జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 157 విశాఖపట్నం | గురువారం 09 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00




# అమరావతే..

## పార్లమెంట్ సాక్షిగా కేంద్రం సంచలన ప్రకటన

న్యూఢిల్లీ: ఏపీ రాజధానిపై పార్లమెంట్ సాక్షిగా కేంద్రం సంచలన ప్రకటన చేసింది. ఏపీ రాజధాని అమరావతే అంటూ కేంద్ర ప్రభుత్వం కుండబద్దలు కొట్టింది. విజభన చట్టం ప్రకారమే అమరావతి ఏర్పాటైందని స్పష్టం చేసింది. ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 5, 6 లతో రాజధాని అమరావతిని కేంద్రం ముడిపెట్టింది. విభజన చట్టంలోని నిబంధనల ప్రకారమే అమరావతి ఏర్పాటు అయ్యిందని తేల్చిచెప్పింది. దీంతో రాజధానిని ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ ఏపీకి లేదని కేంద్ర చెప్పకనే చెప్పినట్లైంది. మూడు రాజధానులపై జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించలేదని... జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల కోసం చేసిన చట్టాలతో సంబంధం లేదని స్పష్టం చేసింది. జగన్ మూడు రాజధానుల చట్టాలతో తమకేమీ సంబంధం లేదని కేంద్రం సంకేతం ఇచ్చింది. అమరావతే రాజధాని అని 2015లో నిర్ణయించారని కేంద్రం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని అంశంపై బుధవారం రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు.అమరావతిని రాజధానిగా ఏపీ ప్రభుత్వం 2015లోనే నోటిఫై చేసిందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే రాజధానిని నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని కేంద్రం ముక్త కంఠంతో చెప్పిందా? అని ఎంపీ విజయసాయి రెడ్డి ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు కేంద్రం నిరాకరించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం ప్రస్తుతం న్యాయస్థానాల పరిధిలో ఉందని కేంద్రం పేర్కొంది. దీనిపై మాట్లాడటం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సెక్షన్ 5, 6 ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని నూతన రాజధాని నిర్మాణం అధ్యయనానికి ఏర్పాటు చేసిందని వెల్లడించింది. అధ్యయన నివేదికను తదుపరి చర్యలు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపించడం జరిగిందని... ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015లో అమరావతిని రాజధానిగా నోటిఫై చేసిందని పేర్కొంది. ఆ తర్వాత 2020లో మూడు రాజధానుల బిల్లు ను తీసుకువచ్చారని తెలిపింది. మూడు రాజధానుల బిల్లు తీసుకువచ్చే ముందు ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించలేదని చెప్పింది. రాజధాని అంశంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిందని... ప్రస్తుతం అమరావతి అంశం కోర్టు పరిధిలో ఉందని కేంద్రం వెల్లడించింది.

## ఏపీ మంత్రి వర్గం కీలక నిర్ణయాలు

# సంక్షేమ పథకాలకు కేబినెట్ ఆమోదం..

అమరావతి: ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉగాదికి అందించే సంక్షేమ పథకాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అజెండాలోని అన్ని అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భారీ పరిశ్రమల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అలాగే, కర్నూలులో రెండో న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్తగా తాడేపల్లి గూడెంలో రెవెన్యూ డివిజన్, పోలీస్ డివిజన్‌కు ?గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 500 మెగావాట్ల ఆదాని హైడ్రో పవర్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. చిత్తూరు డైరీ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన 106 కోట్ల మాఫీకి



ఏపీ కెబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ కేబినెట్‌లో మరో కీలక నిర్ణయం ఏంటంటే.. కల్యాణమస్తుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. కల్యాణమస్తు, షాదీ తోఫాను ఈనెల 10నుంచి అమలు చేయనున్నట్లు చెప్పారు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్. . వైఎస్సార్ లా నేస్తం, వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కల్యాణ మస్తులను మంత్రి వర్గం ఆమోదించింది. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, రాష్ట్రంలో భారీ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ప్రధానంగా 70 అజెండా అంశాలపై క్యాబినెట్ చర్చించింది.కర్నూలు జిల్లా డోన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బోధనా సిబ్బంది నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నెల రైతులకు ఇన్‌ఫుట్ సబ్సీడీ చెల్లింపునకు కూడా ఆమోదం లభించింది. ఈ నెల 28న జగనన్న విద్యాదీవెన చెల్లింపునకు కేబినెట్ ఆమోదం. 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, విశాఖలో టెక్ పార్క్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం లభించింది. అటు, నెల్లూరు బ్యారేజ్‌ను నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి బ్యారేజ్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది కేబినెట్. రామాయపట్నం పోర్టులో 2 క్యాపిటివ్ బెర్త్‌ల నిర్మాణానికి ఆమోదం. లీగల్ సెల్ అథారిటీలో ఖాళీ పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం లభించింది.


# మానస సరోవర యాత్ర ఈ ఏడాది కూడా లేనట్లే !

పిత్తోర్‌ఘర్: వరుసగా నాలుగో ఏడాది కూడా మానససరోవర యాత్రకు



బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కైలాస మానస సరోవర యాత్రకు సంబంధించి కేంద్ర విదేశాంగ శాఖ ఎటువంటి అప్‌డేట్ ఇవ్వలేదని ఆ యాత్రను నిర్వహించే నోడల్ ఏజెన్సీ పేర్కొన్నది. ఉత్తరాఖండ్‌లోని పిత్తోర్‌ఘర్ జిల్లాలో ఉన్న లిపులేక్ పాస్ ద్వారా యాత్రికులు మానస సరోవరం చేరుకుంటారు. అయితే కోవిడ్ కారణంగా 2022 నుంచి ఆ యాత్రను నిలిపివేశారు. 2019లో చివరి సారి లిపులేక్ రూట్ ద్వారా మానస సరోవర యాత్రను చేపట్టారు.మానస సరోవర యాత్రకు సంబంధించి విదేశాంగ శాఖ వద్ద కానీ అధికారిక వెబ్‌సైట్‌లో కానీ ఎటువంటి సమాచారం లేదని కుమావన్ మండల్ వికాశ్ నిగమ్ అధికారి ఏపీ వాజ్‌పేయి తెలిపారు. కేఎంవీఎన్ మానస సరోవర యాత్రను నిర్వహించే నోడల్ ఏజెన్సీ. సరోవర యాత్రపై ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి సమాచారం లేదని పిత్తోర్‌ఘర్ జిల్లా మెజిస్ట్రేట్ రీనా జోషి తెలిపారు.కైలాస మానస సరోవరానికి 1981 నుంచి లిపులేక్ రూట్లో యాత్రను నిర్వహిస్తున్నారు. టిబెట్‌లో ఉన్న ఆ పవిత్ర క్షేత్రానికి చేరుకునేందుకు ప్రతి ఏడాది ఈ రూట్లో వెయ్యి మంది యాత్రికులు వెళుంటారు. మానస సరోవర యాత్రకు బదులుగా ఆది కైలాస్ యాత్రను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేఎంవీఎన్ అధికారి తెలిపారు. మానస సరోవర యాత్ర ప్రతి సంవత్సరం జూన్‌లో ప్రారంభం అవుతుంది. అయితే ఇప్పటి వరకు ఎటువంటి హడావుడి లేకపోవడంతో ఆ యాత్రపై డౌట్ వస్తోంది.

## రెబెల్ ఎమ్మెల్యేల అనర్హతను సుప్రీంకోర్టు మొదట తేల్చాలి: ఉద్ధవ్ ఠాక్రే




ముంబై: రెబెల్ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు మొదట తేల్చాలని మహారాష్ట్రకు చెందిన శివసేన వర్గం చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే కోరారు. ఆ తర్వాతే శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు ఎవరికి చెందుతాయన్న దానిపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఉద్ధవ్ ఠాక్రే, శివసేన పార్టీ పేరుతోపాటు విల్లు-బాణం గుర్తును ఈసీ ఫ్రీజ్ చేయడాన్ని ప్రశ్నించారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని రెబెల్ గ్రూప్ వీటిని వినియోగించడం లేదన్న సంగతిని గుర్తు చేశారు. శివసేన తిరుగుబాటు ఎమ్మెల్యేల అనర్హతపై ఫిబ్రవరి 14 నుంచి సుప్రీంకోర్టు ప్రతి రోజూ విచారణ జరుపనున్నది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ ఠాక్రే ఈ వ్యాఖ్యలు చేశారు.కాగా, గత ఏడాది జూన్‌లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో శివసేన రెబెల్ ఎమ్మెల్యేలు పార్టీపై తిరుగుబాటు చేశారు. ప్రత్యేక విమానంలో అస్సాంలోని గువాహతికి చేరుకుని అక్కడ కొన్ని రోజులు మకాం వేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ కలిసి ఏర్పాటు చేసిన మహా వికాస్ అఘాది (ఎంవీఏ) ప్రభుత్వం పడిపోయింది. అనంతరం రెబెల్ నేత షిండే, బీజేపీ మద్దతుతో సీఎం పదవి చేపట్టారు.

## జమ్ములో కూల్చివేతలపై మెహబూబా ముఫ్తీ ఆందోళన..



పీడీపీ నేత మెహబూబా ముఫ్తీని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జమ్ము కశ్మీర్‌లోని కూల్చివేతలకు వ్యతిరేకంగా బుధవారం విజయ్ చౌక్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు. బీజేపీకి వ్యతిరేకంగా పీడీపీ నేతలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కాగా, అనుమతి లేకుండా ఆందోళనకు పూనుకోవడంతో మెహబూబా ముఫ్తీతోపాటు పలువురు పీడీపీ కార్యకర్తలను కూడా ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జమ్ము కశ్మీర్‌లో గూండా ప్రభుత్వం నడుస్తున్నదని జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ నిరసన వ్యక్తం చేశారు. జమ్ము కశ్మీర్‌ను ఆఫ్ఘనిస్తాన్‌లా నాశనం చేస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా చేపడుతున్న కూల్చివేతలను నిరసిస్తూ ఢిల్లీ విజయ్‌చౌక్‌లో ఆందోళనకు దిగారు. 20 జిల్లాల్లో స్థలాలు ఆక్రమించారంటూ అక్కడి అధికారులు కూల్చివేతలకు దిగడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ఇప్పటివరకు అనేక భవనాలను కూల్చివేయడంతో అమాయక ముస్లిం పేదలు రోడ్డున పడ్డారని ఆమె విచారం వ్యక్తం చేశారు.కూల్చివేతలు జరుపుతుండగా స్థానికులు రెవెన్యూ అధికారులపై రాళ్లతో దాడి చేశారు. పలు ప్రాంతాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. ఆక్రమణల పేరుతో ముస్లింలను వేధించడం ఆపాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం ఓ షోరూంను కూల్చివేస్తుండగా రాళ్లతో దాడిచేయగా.. షోరూం యజమానితో పాటు ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాళ్ల దాడిలో ఇప్పటివరకు ఐదుగురు పోలీసులు గాయపడ్డారు. పరిస్థితి విషమించడంతో జమ్ము పోలీసులు ప్రజలను అదుపు చేసేందుకు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. దీంతో జమ్ములో ఉద్రిక్తత నెలకొన్నది.



## శ్మశానవాటికకు నిధులు మంజూరు: ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు



గోకవరం ప్రజా పలన ప్రతినిధి ఫిబ్రవరి 8: గోకవరం మండలం బాబాజీ పేటలో స్మశాన వాటికపై శాసనసభ్యులు జ్యోతుల చంటి బాబు ఆదేశాల మేరకు బావాజీపేట గ్రామంలో స్మశాన వాటికకు మండల పరిషత్ నిధుల నుంచి సుమారు నాలుగు లక్ష రూపాయలు శాంక్షన్ చేయడం జరిగినది. బుధవారం స్లాబ్ వేసిన స్మశాన వాటిక పనులను పర్యవేక్షించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, గ్రామ సర్పంచ్ నాగ విష్ణు,సెక్రటరీ, ఉపసర్పంచ్,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు శిక్షణా కార్యక్రమం




జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు వారి సహకారంతో డ్వాక్రా మహిళలకు విలువ ఆధారితపై జీవనోపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించడానికి సహకరిస్తున్న నాబార్డు మరియు క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలని కోరారు. అలాగే తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడూ ముందు ఉంటానని మీడియా సమావేశంలో పేర్కొన్నారు. నాబార్డు డిడియం డాక్టర్ వైయస్ నాయుడు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాలు తిరుమాలి గ్రామంలో 15 రోజులపాటు కొనసాగుతాయని,ఈ గ్రామంలో విరివిగా లభించే అరటి ఉత్పత్తులతో కేకు, అరటి చిప్స్,అరటి పౌడర్, అరటి నారతో అల్లికలు మొదలగు వస్తువులు తయారుచేయడానికి శిక్షణ ట్రైనర్స్ ఇస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు పసల నాగేశ్వరరావు,క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరరావు, ట్రైనర్స్ మూర్తి, మంగతాయారు, డిఆర్డిఎ డిపిఎం పద్మావతి,ఏపిఎం సత్య ప్రసాద్,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

## తంటికొండ ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించరూ..



ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి 8: గోకవరం మండలం తంటికొండ ఎస్సీ కాలని సంజీవయ్యనగర్ లో వాటర్ సమస్య వుంది అని తెలియజేయడంతో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబుతో అక్కడ నాయకులు,కార్యకర్తలని, గ్రామ ప్రజలని కలిసి సమస్య పరిష్కారానికి శ్రీ కారం చుట్టారు.త్వరలో పూర్తిగా వాటర్ సమస్య తీరుపోనుంది. సచివాలయం కన్వీనర్ రమేష్ తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పన్న దొర, తంటికొండ దేవస్థానం చైర్మన్ రెడ్డియ్య చింతల అనీలు ,వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసులకు మెగా హెల్త్ చెకప్



మచిలీపట్నం టౌన్: ప్రజాపాలన ఫిబ్రవరి 08: కృష్ణా జిల్లా ఎస్పీ పి జాషువా ఆధ్వర్యంలో బుధవారం నాడు పోలీసులు అందరికీ మెగా హెల్త్ చెకప్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రామాంజనేయులు, డి ఎం హెచ్ గీతా బాయ్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరెంట్ వరప్రసాద్ , మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ విజయకుమారి పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 3200 మంది పోలీసులు వున్నారు వారి ఏజ్ పరం గా హెల్త్ పరంగా అందరి డీటెల్స్ తీసుకోవడం జరిగిందిఅందరికీ 13 రకాల టెస్ట్ లు నిర్వహిస్తున్నాం ఇది ఒక పెద్ద ప్రక్రియ వారి ఆరోగ్యం పరంగా దీన్ని 2 నెలల పాటు నిర్వహించడం జరుగుతుంది.ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పని వత్తిడి వారి ఆహారపు అలవాట్లు వలన అనారోగ్యానికి గురవుతున్నారు.ప్రతి ఒక్క పోలీసు ఆరోగ్యం గా ఉంటే వారి భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు అని ఆరోగ్యం గా ఉండాలి అన్న లక్ష్యం అని తెలిపారు.

# ఫిబ్రవరి 20వ తేదీ మా నమ్మకం నువ్వే జగన్ ప్రారంభం..




శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి :సచివాలయం కన్వీనర్లు,గ్రామ వాలంటీర్లు, మరియు కొత్తగా నియమితులు అయ్యిన గృహ సారథులు కలిసి మా నమకం నువె జగన్ కార్యక్రమంలో బాగంగా ఈ నెల 20వ తేదీ నుండి ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న ప్రభుత్వం ప్రజా మద్దతు సేకరించి స్టిఫ్ లను అందవేసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు అని ఈ కార్యక్రమాన్ని బాగా నిర్వహించి పార్టీని ప్రతిష్టమాకంగ చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కోరారు. ఈరోజు సింగమాల లోని కె.సి.ఆర్.ఆర్ కళ్యాణ్ మండపంలో జరిగిన తొట్టంబేడు మండల వాలంటీర్లు,సచివాలయం కన్వీనర్లు మరియు గృహ సారథులు సమావేశాని ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్టమాకంగ అమ్మలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంత మేరకు చేరాయి తెలుసుకొని వీలు అవుతుంది అని.గత ప్రభుత్వానికి మన ప్రజా ప్రభుత్వానికి తేడా తేట తెలుము అవ్వుంది అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి అన్నారు.శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ మొదటిలో మా నాన్న బియ్యపు మధుసూధన్ రెడ్డి నాకు ఇలా తొట్టంబేడు మండల ఇంఛార్జి ఇస్తున అని చెప్పలేదు..మండల నాయకులు అందరూ వచ్చి నాకు శుభాకాంక్షలు చెప్పున్నప్పుడు అడిగా ఎందుకు అని అపుడు అమ్మ మిమల్ని ఎమ్మెల్యే మా మండల ఇంఛార్జి గా నియమించారు అని చెప్పారు..అపుడు అనుకున తొట్టంబేడు మండలం అంటే అందరూ టిడిపి కంచు కోట అంటూ ఉండేవారు..ఇపుడు నేను ధైర్యం గా చెప్పున్నాను లితొట్టంబేడు గడ్డ మధన్న అడ్డలి ఈ సారి వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తొట్టంబేడు మండలం నుంచి వచ్చేల చేస్తాం అని తెలిపారు.తొట్టంబేడు మండలం రింగ్ రోడ్లు,లిఫ్ట్ ఇరిగేషన్ ఇలా ప్రతి ఒకటి 30 సంవత్సరాల్లో వాలు చేయలేనిది మా నాన్న బియ్యపు మధుసూధన్ రెడ్డి గ చేసి చూపించారు అని అన్నారు.నియోజకవర్గంలో ఎవరికి ఎ సహాయం కావాలి అని ఎల్లప్పుడూ మేము వైఎస్ఆర్సీపీ కార్యాలయం నందు అందుబాటులో ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జేసిఎస్ ఇంఛార్జి భక్తవత్సలం,చంద్రయ్య నాయుడు,శ్రీరాములు రెడ్డి,చంద్రయ్య యాదవ్,కొన్నలి రమేష్,గురవా రెడ్డి,చింత రాజేంద్ర, జీ.వి నాయుడు,సుబ్రమణ్యం యాదవ్, ప్రేమ్,నరసింహా నాయుడు,ప్రకాష్,ఓంకార్,పెరుమాళ్,సుబ్రమణ్యం నాయుడు,వెంకీ,కో ఆప్షన్ మెంబర్ ప్రేమ్ కుమార్,భాస్కర్ రెడ్డి,సుబ్బయ్య,గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

# చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్ ఆవరణలో ఈనెల 17వ తేదీన మెగా జాబ్ మేళా

**హాజరుకానున్న 20 ప్రముఖ బహుళ జాతీయకంపెనీలు**

**మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరిన వైసిపి ఇన్చార్జ్**

**జాబ్ మేళా గోడపత్రికలను విడుదల చేసిన ఎమ్మెల్యే, వైసీపీ ఇంచార్జ్, అధికారులు**



చీరాల, ఫిబ్రవరి 08, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తుందని, దీనిలో భాగముగా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి, ఉద్యోగా లు ఇప్పించడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్, ఉపాధి కల్పన జూనియర్ అధికారిణి రమాదేవి లు మాట్లాడుతూ, బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయం, సీడాప్, ఉపాధి కల్పన కార్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో, ఈ నెల 17వ తేదీన చీరాల ఎన్.ఆర్ అండ్ పి మున్సిపల్ హైస్కూల్ నందు, మెగా జాబ్ మేళా



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా గోడపత్రికలను, స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామ్, వైస్సార్.సిపి. చీరాలఇంచార్జి కరణం.వెంకటేష్, లు విడుదల చేశారు. కనుక చీరాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలలో, నిరుద్యోగ యువతీయువకులు, ఈ జాబ్ మేళాలో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు ,15 నుండి 20 ప్రముఖ బహుళ జాతీయకంపెనీలు హాజరవుతున్నాయని తెలియ జేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి, నెలకు సుమారు రు.12,500/- నుండి రు.25 వేల రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు, ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి. వరకు చదువుకున్న, 18–35 సంవ త్సరాల వయసు గల, నిరుద్యోగ యువతియువకులు, వారి యొక్క బయోడేటా లేదా రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.ఈ నెల 17వ తేది, ఉదయం 9:30 నుండి సాయంత్రం 4గంటల వరకు ఇంట ర్వ్యూలు జరుగుతాయన్నారు.ఔత్సాహిక నిరుద్యోగయువతీయువకులు ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపిఎస్ఎస్డీసీ.ఇన్ అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోవాలని,మరిన్ని వివరములకు, బుల్లియ్య (9346280289), నాగవెంకట్(8555901198) లను సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని, నిరుద్యోగ యువతీయువకులు, జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు,స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

# అంకమ్మ చౌదరి మృతి క్రీడా రంగానికి తీరని లోటు





చీరాల, ఫిబ్రవరి 08, ప్రజా పాలన : బ్యాడ్మింటన్ క్రీడా భివృద్ధికి విశేష కృషి చేసిన, జె.అంకమ్మ చౌదరి మృతి చెందటం, క్రీడా రంగానికి తీరని లోటు అని, ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు కరణం పున్నయ్య చౌదరి, చెన్నుపాటి నాగేశ్వరరావు, చీరాల మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు షేక్.హుమాయూన్ కబీర్, షేక్ షాహిద్ తదితర పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. అంకమ్మ చౌదరి చెన్నైలో చనిపోగా, స్వగ్రామమైన చిన్నగంజాం మండలం సంతరావూరు లో, ఘనంగా అంత్యక్రియలు జరిగాయి. జె. అంక మ్మ చౌదరి ప్రకాశం జిల్లా ఒంగోలులో బ్యాడ్మింటన్ అభివృద్ధికి, జీవితాంతం కృషి చేశారని, ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు కరణం పున్నయ్య చౌదరి, చెన్నుపాటి నాగేశ్వర రావు, చీరాల మున్సి పల్ కో ఆప్షన్ సభ్యులు షేక్.హుమాయూన్ కబీర్, షేక్ షాహిద్ తదితర పలువురు ప్రముఖ క్రీడాకారులు ప్రశంసించారు. అంతేకాకుండా భారతదేశంలో జరిగిన జాతీయ, అంతర్జాతీ య బ్యాడ్మింటన్ పోటీలలో, టెక్నికల్ ఆఫీసర్ గా అందించిన సేవలు వెల కట్టలేనివన్నారు. ఈ అంత్యక్రియలకు హాజరైన కరణం పున్నయ్య చౌదరి, చెన్నుపాటి నాగేశ్వర రావు, కబీర్,షాహిద్ తదితరులు మాట్లాడుతూ, జె.అంకమ్మ చౌదరి ప్రకాశం జిల్లా ఒంగోలులో బ్యాడ్మింటన్ అభివృద్ధికి, జీవితాంతం కృషి చేశారని ప్రశంసించారు. అంతేకాకుండా భారతదేశంలో జరిగిన జాతీయ, అంతర్జా తీయ బ్యాడ్మింటన్ పోటీ లలో, టెక్నికల్ ఆఫీసర్ గా అంకమ్మ చౌదరి అందించిన సేవలు వెల కట్టలేనివన్నారు. తొలుత అంకమ్మ చౌదరి పార్థివ దేహానికి పూలమాల లు వేసి,ఘనంగా నివాళు లర్పించారు. ఈ అంత్యక్రియలకు ప్రకాశంజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు కరణం పున్నయ్య చౌదరి, చెన్నుపాటి నాగేశ్వర రావు, చీరాల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్.హుమాయూన్ కబీర్, షేక్ షాహిద్, ఒంగోలు, చీరాల తదితర పలు ప్రాంతాల క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకి ఎంపికైన చీరాల క్రీడాకారుడు తుపాకుల నాగేశ్వరరావు

**రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానం**



చీరాల, ఫిబ్రవరి 08, ప్రజాపాలన : చీరాల ఇండోర్ స్టేడియం ప్లేయర్ తుపాకుల నాగేశ్వరరావు, 70 ప్లస్ విభాగంలో, రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకొని, జాతీయ పోటీలకు ఎంపిక అవ్వటం హర్షణీయమని, రోటరీ అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు, ప్రముఖ క్రీడాకారులు బట్ట మోహనరావు లు అన్నారు. ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న నాగేశ్వరరావుకు , బుధవారం స్టేడియంలో ప్లేయర్ బట్ట మోహనరావు అధ్యక్షతన అభినందన, సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు డాక్టర్ ఐ బాబూరావు మాట్లాడుతూ, నాగేశ్వరరావు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో, పాల్గొనబోతున్న నాగేశ్వరరావుకు శుభాకాం క్షలు తెలిపి,ఘనంగా సన్మానించా రు.కార్యక్రమంలో క్రీడాకారులు డాక్టర్ శంకర్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, శ్రీనివాస రావు, వీర నాగేశ్వరరావు, కేదార్, మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఆదివాసి మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత, గిరిజన మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించిన నాడు మాత్రమే దళిత గిరిజన మహిళా సాధికారత సాధ్యపడుతుందని ఏ ఎన్ ఎం అంజలి దేవి అన్నారు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక సత్తెనపల్లి 16 వార్డు చెంచు కాలనీ కమ్యూనిటీ హాల్ నందు దళిత ఆదివాసి మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దళిత గిరిజన మహిళా సంఘాలకు ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ఉన్నతి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నారని, మంజూరు చేసిన రుణాలను యూనిట్లు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదగాలని వారన్నారు. మేడే వెంకటరమణ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, చేదోడు, చేయూత, రుణమాఫీ ప్రభుత్వం ఇస్తుందని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అదేవిధంగా సంక్షేమం, అభివృద్ధి, రక్షణ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మీ పిల్లలను బడికి పంపించి అమ్మఒడి పొందాలని, ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుంది దానిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చినటువంటి రుణాలను తిరిగి చెల్లించి మీరు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి ప్రతినిధులు పినపాటి ఈశ్వరి ఆశ వర్కర్ సిహెచ్ ప్రమీల మహిళలు పాల్గొన్నారు.

## మూడు కోట్ల ఏడు లక్షలు తో సంక్షేమ పథకాలు, 70 లక్షల రూపాయలతో సైడ్ కాలవలు, కలవట్లు నిర్మాణం

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 8 ( ప్రజా పాలన ప్రతినిధి)మూడు కోట్ల ఏడు లక్షల రూపాయలతో 18 వ వార్డులో సంక్షేమ పథకాలు అందించామని 70 లక్షల రూపాయలతో సైడ్ కాలవలు కల వట్లు నిర్మాణం చేశామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట పట్టణంలో 18వ వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామా 18వ వార్డు అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇక్కడ అందాయని అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు అందిన ఏకైక వార్డు 18 వార్డు.ఈ వార్డులో పక్క వ్యాపార, విద్యా సముదాయాలకు సంబంధించిన వార్డు.ఈ వార్డులో అన్ని రకాల పనులు పూర్తి చేశా మని తెలిపారు మొత్తం 20 లక్షల రూపాయల నిధులతో అన్ని కార్యక్రమాలు పూర్తి చేశాం.ఒక్క 18వ వార్డుకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సంబంధించి పూర్తిగా 3 కోట్ల 7 లక్షల 24 వేల రూపాయలతో నిధులు ఖర్చు చేశాం.బి76 మందికి ఇళ్ళ పట్టాలు..96 మందికి పెన్షన్..బిబిబి64 జగనన్న విద్యా దీవెన..బిబిబి22 వైఎస్సార్ చేయూత..ఇలా అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు సంబంధించి కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయటం జరిగింది అని గోపిరెడ్డి అన్నారు..పదాలు కూడా పలకటం చేత కాని లోకేష్ పాదయాత్రకు ప్రారంభించాడు.ప్రతి వక్క హయాంలో నే అధికంగా అప్పులు అయ్యాయి.తమ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అధికం అయ్యాయని అన్నారు.అర్థం, పర్థం లేని అరమండపు బాబు ప్రమాణ స్వీకారం చేయటానికి రిహార్సల్ చేస్తున్నాడు.. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 18 వ వార్డు ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి ఎంపీటీసీ




జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 8: స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జగ్గంపేట ఎంపీటీసీ2 ఏదురి రాఘువ, మాజీ ఎంపీ తోట నరసింహం ముఖ్య అనుచరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పంపనబో యిన అప్పాజీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని ఎక్కడా కూడా ప్రజలకు ఒక్క పని చేయడానికి కూడా వీలు లేకుండా ప్రజల్లో గెలిచిన ఎంపీటీసీలను సర్పంచ్ ల వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఓట్లేసిన ప్రజలకు మొఖం చూపించలేని పరిస్థితికి తీసుకు వచ్చారని అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జ్యోతుల నెహ్రూ గారి నాయకత్వంలో త్వరలో టిడిపిలో చేరుతున్నామని అందుకే వారిని మర్యాదపూర్వకంగా కలిశామని తెలియజేశారు. జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జీను మణి బాబు టౌన్ టిడిపి అధ్యక్షులు, పాండ్రంగి రాంబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబతుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో సి ఫర్ కాస్ట్ పుస్తక సమీక్ష సభ పై కరపత్ర ఆవిష్కరణ



శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర 13/2/2023 న ఒంగోలులో జరిగే సి ఫర్ కాస్ట్ పుస్తక సమీక సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. రాజకీయాలపై కుల వ్యవస్థ ప్రభావం ఎంత లోతుగా పనిచేస్తుందనే క్రమాన్ని ప్రముఖ పత్రిక సంపాదకులు తను వ్రాసిన పుస్తకంలో సమూలగ్రంగా వివరించారని ఆర్ పి ఐ రాష్ట్ర నాయకులు అంజయ్య అన్నారు. కుల వ్యవస్థ ఆధిపత్యం వల్ల రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశమైన సమానత్వ సూత్రానికి విఘాతం కల్పించే అంశాలను ఈ గ్రంథం స్పష్టంగా వివరించిందని టీటీడీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్ రావు గారు తెలియజేశారు ఈ పుస్తక సమీక్ష సభలో ప్రముఖులు మేధావులు కవులు రచయితలు కూడా పాల్గొంటారని పి.గిరి తెలియచేశారు ఈ పుస్తక సమీక్ష సభ కు వేలాదిగా తరలిరావాలని తిరుపతి జిల్లా బ్లూ వి%శీ%గ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ పి. గిరి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు గోవిందరాజులు మరియు రాజేంద్ర గారు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజాధనం దోచుకోవడమే తప్ప ఏ గ్రామంలో అభివృద్ధి లేదు

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



పల్నాడు జిల్లా. వినుకొండ. ఫిబ్రవరి 8 (ప్రజా పాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షతన కొండాయపాలెం గ్రామాల టిడిపి నాయకులు అధ్వర్యంలో మంగళవారం నాడు సాయంత్రం జరిగిన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు . ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజాధనం దోచుకోవడమే కానీ అభివృద్ధి చేసింది శూన్యం అని అన్నారు.ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అనధికార పనులతో స్వార్థ ప్రయోజనాల కోసం పొలిటికల్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ తన సంపాదన పెంచుకుంటూ అభివృద్ధి పనులు చేసినట్లు అసత్య ప్రసారం చేసుకుంటున్నాడు అని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. కాకినాడ జిల్లాలోని జగ్గంపేట మండలంలోని గొల్లలగూడెం గ్రామములోని జెడ్.పి హైస్కూల్ సమీపములో అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనం నెం. ఏపీ 39 టి డి 1639 లో పి.డి.ఎస్(రేషన్ బియ్యం)తో వెళ్ళుతుంది అన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, సదరు వాహనం నందు 43 తెలుపు మరియు వివిధ రంగుల ప్లాస్టిక్ బస్తాలలో సుమారు 21.50 క్వింటాళ్ళ పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది, సదరు పి.డి.ఎస్ బియ్యంను ఎటువంటి బిల్లులు లేకుండా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం నుండి కాకినాడ జిల్లాలోని జగ్గంపేట ప్రాంతమునకు అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం డ్రైవరు అయ్యిన శ్రీ నామా వెంకట రాజ గోపాల కృష్ణ , బి.ప్రత్తిపాడు అను వారు తరలించుచున్నారు. సదరు పి.డి.ఎస్ బియ్యం ఏలేశ్వరం మండలానికి చెందిన విష్ణు, గోపాలకృష్ణలకు చెందినవి. శ్రీ బొజ్జ రాజా అనే మధ్యవర్తి ఖచ్చితమైన అన్‌లోడ్ ప్రదేశం గురించి వెల్లడించలేదు. సదరు వాహనం పిఠాపురం మండలం, బి.ప్రత్తిపాడు గ్రామమునకు చెందిన శ్రీ గంగాధర్ అను వారికి చెందినది. సదరు వాహనమునులో రేషన్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 3,31,700/- లు విలువ గల 21.50 క్వింటాళ్ళ రేషన్ బియ్యం మరియు పైన తెలిపిన వాహనమును సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం, యజమాని, డ్రైవరు, పిడిఎస్ బియ్యం కొనుగోలుదారులు మరియు మధ్యవర్తి శ్రీ బొజ్జ రాజా మరియు సంబంధిత వ్యక్తుల పై క్రిమినల్ కేసు నమోదు కొరకు జగ్గంపేట పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది. ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, సత్యకిషోర్, వ్యవసాయ అధికారి భార్గవ మహేశ్, కానిస్టేబుల్స్ వలీ, వీరబాబు మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నరసరావుపేట రాజకీయం చరిత్రలో విజయవాడ కనకదుర్గ ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఎన్నుకోవడం చాలా హర్షణీయం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 8. (ప్రజాపాలన ప్రతినిధి): విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలిగా నిన్న ప్రమాణస్వీకారం చేసిన శ్రీమతి కల్యాణి సురేంద్రబాబు నియామకం పట్ల హర్షం, ప్రమాణ స్వీకారం అనంతరం లినరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేసిన పట్టణ ఆర్యవైశ్య వ్యాపారవర్గాలులి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి వ్యక్తికి, కార్యకర్తకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యాపారస్తులకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి, సుపరిపాలన అందజేసేందుకు మరలా 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విజయానికి వ్యాపారస్తులందరు సహకరించాలని కోరారు. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపినవారిలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుమాధవ్, రాష్ట్రవాణిజ్య విభాగం కార్యదర్శి దివ్వెల రామకృష్ణ, ఛాంబర్ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరి కిషోర్ కుమార్, కోటప్పకొండ సత్రం అధ్యక్షులు ప్రవల్లిక సత్యం, గుంటూరు జిల్లా మరియు నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్యసంఘం మరియు, యువజనసంఘం అధ్యక్షులు అడ్డగిరి ద్వారాకావాసు, కోత్తూరి కొటేశ్వరావు, తవ్వా వీర మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పట్టణములో వివిధ వ్యాపార వర్గాల సభ్యులు పాల్గొన్నారు..

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి...



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఫిబ్రవరి 8 (ప్రజా పాలన ప్రతినిధి.): పోస్టల్ శాఖ ప్రవేశపెట్టినటువంటి సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లలకు వరం లాంటిది 250 రూపాయలతో ఎకౌంటును ఓపెన్ చేసి 18 సంవత్సరాల వరకు పొదుపు చేసుకున్న డబ్బులకు చక్ర వడ్డీతో కలిపి వారి యొక్క వివాహాలకు ఇచ్చే పథకమే సుకన్య సమృద్ధి యోజన పథకం ఈ యొక్క సుకన్య సమృద్ధి యోజన పథకం పలనాడు జిల్లా పోస్టల్ శాఖ ఎస్పీగా ఉన్నటువంటి పి వెంకట స్వామి ప్రతి గ్రామానికి పట్టణానికి నియోజకవర్గానికి అలాగే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని కలిసి ఈ పథకం గురించి వివరించటం జరిగినది ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పలనాడు జిల్లా పోస్టల్ శాఖ ఎస్పీ ని అభినందించడం జరిగింది. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు పలనాడు జిల్లాలో ప్రథమ స్థానం రావాలని ఆ వంతుగా ప్రయత్నాలు చేయాలని పోస్టల్ శాఖ ఎస్పీ కి అలాగే సిబ్బందికి సూచించారు మరియు కొంత మొత్తమును దళిత బాలికలకు అకౌంట్లు ఓపెన్ చేయటానికి తన వంతు సహాయంగా కొంత నగదును ఎస్పీ కి అందించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమమునందు పోస్టల్ శాఖ సూపర్నెంట్ పి వెంకటస్వామి , ఐపిఓఎస్ శ్రీనివాసులు , పోస్టల్ సిబ్బంది ఆర్ ప్రసన్నాంజనేయ రాజు మరియు ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి , ఎస్సీ ఎస్టీ మార్టరింగ్ కమిటీ నెంబర్ మల్లెల అశోక్, పంగులూరి విజయకుమార్ , కందుల ఏ బ్రా , తలారి నాని, మార్కు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్టీ స్లిప్పుల నిబంధలను అతిక్రమించవద్దని కోరుతున్న సదరన్ రీజనల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర గనుల శాఖ, నేషనల్ హైవేస్ అథారిటీ తప్పనిసరిగా రాయల్టీ స్లిప్స్ అంశంలో అవకతవకలను అరికట్టాలని సదరన్ రీజనల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (ఎస్ఆర్‌సీఏ) కోరింది. కొన్ని కంపెనీలు ఐదు కోట్ల రూపాయల రాయల్టీ సర్టిఫికెట్ జారీ చేసి, మరో 20 కోట్ల రూపాయల నకిలీ రాయల్టీ సర్టిఫికెట్‌ను స్టేట్ మైనింగ్ డిపార్ట్‌మెంట్ పేరిట సృష్టించి ఎన్‌హెచ్ఏఐకు సమర్పిస్తున్నాయి. ఈ కారణంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయం నష్టపోతుంది. ఈ అక్రమ కార్యకలాపాల పట్ల చర్యలను తీసుకోవాల్సిందిగా ఎస్ఆర్‌సీఏ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఈ సమస్యను పరిశీలించడంతో పాటుగా ఈ అక్రమాలకు పాల్పడిన కంపెనీలను విచారించాలి. రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటుగా నేషనల్ హైవేస్ అథారిటీ ఈ రాయల్టీ స్లిప్స్ అంశంలో అవకతవకలను నిరోధించాలని ఎస్ఆర్‌సీఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తుకుమార్ సూచించారు.

## "మళ్ళీమళ్ళీ పాడాలి" స్వర నీరాజనానికి ప్రేక్షకుల నీరాజనం

**పట్నాల శ్రీనివాస్, దీపిక, ఆదర్శ్,బర్రె సుబ్రమణ్యంలకు సత్కారం**




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక విక్రమహల్ లో పట్నాల వెంకట సుబ్బమ్మ మెమోరియల్ ట్రస్టు చైర్మన్ పట్నాల శ్రీనివాస్ సారథ్యంలో యాంకర్,గాయకులు సింగర్ దీపిక అధ్వర్యంలో జరిగిన "మళ్ళీ మళ్ళీ పాడాలి" స్వర నీరాజనం సంగీత విభావరి అలరించింది. ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పట్నాల శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ ఎ.వి రమణ,వంద పాటలు పాడిన బర్రె సుబ్రమణ్యం పాల్గొన్నారు. గాయకులు పట్నాల శ్రీనివాస్,దీపిక,ఆదర్శ,ఫణి కుమార్,రాధ, సుభాష్ లు ఆణిముత్యాల వంటి పలు పాత,కొత్త పాటలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కళాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న పట్నాల శ్రీనివాస్ అభినందనీయులని కొనియాడారు. కళాకారులకు దాతల సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్నాల శ్రీనివాస్,దీపిక ఆదర్శ్ దంపతులు,బర్రె సుబ్రమణ్యంలకు ప్రముఖులు చేతుల మీదుగా ఘనంగా సత్కారించారు. అనంతరం లక్కీ డీప్ ద్వారా ప్రేక్షకులకు పలు గిఫ్ట్ లు అందజేశారు. ఈకార్యక్రమంలో గాయకులు ఆదర్శ్, ఫణి కుమార్,ఆనంద్, గంగాధర్,ఈమని శైలజా,హేమాంబిక,రాధ,వీరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## టీకాలతో కాదు ... ఉక్కపోతతో ఏడుస్తున్న పిల్లలు




శ్రీకాలహస్తి ప్రజాపాలన ప్రతినిధి: సాధారణంగా చిన్నపిల్లలు టీకాలంటేను, సూదులు అంటేను భయపడుతూ ఏడుస్తారు. అయితే అందుకు భిన్నంగా సచివాలయం-2 కు సంబంధించిన అదనపు గది లో పిల్లలు ఉక్కపోతతో ఏడుస్తున్నారు. వివరాల్లోకెళ్తే తొట్టంబేడు సచివాలయం- 2 కు సంబంధించి దాని పక్కనే మరొక గదిని తొట్టంబేడు పంచాయతీ అధికారులు గత రెండు నెలలక్రితం అద్దెకి తీసుకున్నారు. తొట్టంబేడు పంచాయితీ మేజర్ పంచాయతీ కావడంతో ఇక్కడ వాలంటీర్ల సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అదనపు గదిని తీసుకున్నట్లు సమాచారం. ఆ అదనపు గదిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య సేవలను కూడా అందిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం చిన్న పిల్లలకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ గదిని అద్దెకుతీసుకున్నప్పటి నుండి ఆ కార్యాలయంలో ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదు. దీంతో బుధవారం టీకాలు వేయించుకోవడానికి వచ్చిన చిన్న పిల్లలు ఉక్కపోతతో తట్టుకోలేక ఏడుస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న పంచాయతీ అధికారులు తమ కార్యాలయంలో ఫ్యాన్లు వేసుకునే దానికి దిక్కు లేదంటూ చిన్నపిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి సచివాలయం అదనపు గదిలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 09, ఫిబ్రవరి 2023

## అక్రమాలపై ఆధిపత్యాల ముసుగు!

'అదానీ వ్యవహారం చివరికి టీ కప్‌లో తుఫానుగా మారుతుంది. మోదీ పులుకడిగిన ముత్యంలా బయటకు వస్తారు. షేర్ మార్కెట్‌లో ఏమైనా జరిగితే ప్రజలకేం పట్టింపు?' అని రెండు రోజుల క్రితం ఒక జాతీయ పత్రిక విలేఖరి వ్యాఖ్యానించారు. ఇది, మోదీ నాయకత్వంపై విశ్వాసమో, లేక అభిమానమో చెప్పలేము. కానీ ఎటువంటి ప్రతికూల పరిస్థితులనైనా తట్టుకుని మోదీ బయటకు రాగలరన్న భరోసా వ్యక్తం చేస్తున్న వారిని ఎలా అర్థం చేసుకోవాలి? సమాజంలో సంభవిస్తున్న పరిణామాలపై ప్రశ్నించడం ఆ వ్యక్తులకు ఇష్టంలేదనో, లేక ప్రశ్నించినా జరిగేదేముందని నిరాశా నిస్పృహలు వారిని ఆవహించాయనో అనుకోవల్సివస్తోంది. మరోవైపు అదానీ పరిణామంతో మోదీ సర్కార్ కుప్పకూలిపోతుందని, ప్రభుత్వ వ్యతిరేక శక్తులన్నీ ఏకమయితే ప్రజలు వారికి మద్దతునిస్తారన్న అతి విశ్వాసం వ్యక్తం చేసేవారూ అనేకమంది కనపడుతున్నారు. ప్రశ్నలకు ఆస్కారం లేని సమాజంలో ఎవరి ఊహలు వారివి కదా!దేశ పరిస్థితులు చూస్తుంటే వందేళ్ల క్రితం ఇటాలియన్ తత్వవేత్త ఆంటోనియో గ్రాంసీ (1891-1937) అన్న మాటలు నిజమవుతున్నాయా అని అనిపిస్తున్నది. సాంస్కృతిక ఆధిపత్యం అనేది సైద్ధాంతిక, సాంస్కృతిక మార్గాల్లో సమాజంపై పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తుందని, అందుకోసం విలువలు, ఆలోచనలు, అంచనాలు, ప్రాపంచిక దృక్పథం, సమాజం ప్రవర్తనను బలంగా ప్రభావితం చేసేందుకు అధికారంలో ఉన్నవారు సామాజిక సంస్థలను ఉపయోగించుకుంటారని ఆయన అన్నారు. అధికార వర్గం ప్రాపంచిక దృక్పథాన్ని రూపొందించే ఈ సాంస్కృతిక జాతీయవాదం సమాజంలో అందరి ప్రయోజనం కోసమే సామాజిక ఆర్థిక నిర్మాణాలు ఉంటాయని చెబుతుంది. అయితే ఈ నిర్మాణాలు అధికారంలో ఉన్న వారి ప్రయోజనం కోసమే పనిచేస్తాయి. సైనిక నియంతృత్వం లాంటివి అవసరం లేకుండానే సిద్ధాంతం, సంస్కృతి ఈ పనిచేస్తాయి. విశ్వాసాలు, అంచనాలు, విలువలు ఆధిపత్య సామాజిక వర్గానికి అనుకూలంగా మారేందుకు సంస్థలు, వ్యవస్థలు తోడ్పడతాయి ఈ సంస్థలు.వ్యవస్థలను నియంత్రించే ఆధిపత్య వర్గం సమాజంపై పట్టు బిగుస్తుందని గ్రాంసీ సూత్రీకరించారు. మారుతున్న ఆర్థిక, సామాజిక పరిస్థితులు సహజమైనవని, తప్పనిసరి అని నమ్మించే ప్రయత్నం జరుగుతుంది. అయితే ఒక నిర్దిష్ట సామాజిక, ఆర్థిక, రాజకీయ క్రమంలో ఈ పరిస్థితులను తమ లాంటి స్వార్థపర శక్తులే సృజించిన విషయం వారికి తెలియనిది కాదు అని గ్రాంసీ అన్నారు.'20వ శతాబ్దం, ఆ మాటకొస్తే 21వ శతాబ్దంలో కూడా రాజకీయ ప్రాధాన్యత గల మూడు పరిణామాలు జరిగాయి. ఒకటి- ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందడంబీ రెండు- కార్పొరేట్ శక్తి పెంపొందడంబీ మూడు- ప్రజాస్వామ్యం నుంచి కార్పొరేట్ శక్తిని కాపాడేందుకు కార్పొరేట్ ప్రచారాన్ని ఉపయోగించడం' అని ఆస్ట్రేలియన్ మేధావి అలెక్స్ కేరీ అన్న మాటల్ని అమెరికన్ మేధావి నోమ్ చామ్ స్కీ ఒక సందర్భంలో ఉటంకించారు. అడ్డూ ఆపు లేని వ్యక్తి, రాజ్యం, కార్పొరేట్ శక్తులు, అగ్రవర్ణాలు... ఎవరి చేతుల్లో అధికారం కేంద్రీకృతం అయినా ప్రమాదకరమేనని భావించే చామ్ స్కీ రాజ్యం మద్దతుతో ప్రైవేట్ శక్తి ఎదగడం కొత్తరకం నియంతృత్వమని అభివర్ణించారు. సాంస్కృతిక పెత్తనం, కార్పొరేట్ అధిపత్యం రెండూ ఒకటైతే ఏం జరుగుతోందో మనం ఇప్పుడు అదానీ వ్యవహారంలో చూస్తున్నాం. అందుకే హిండెన్ బర్గ్ నివేదిక 'దేశీయ స్వతంత్ర సంస్థల ఆలంబనతో అభివృద్ధి చెందాలన్న భారత దేశ మహత్వాకాంక్షపై దాడి' అని అదానీ ధైర్యంగా అభివర్ణించగలిగారు. ఆర్‌ఎస్‌ఎస్ అధికార పత్రిక 'ఆర్గనైజర్' కూడా ఇవే మాటల్ని పరోక్షంగా పేర్కొంది. అదానీ గ్రూపుపై దాడి భారతీయ ఆర్థిక వ్యవస్థపై దాడి అని, చైనాకు ప్రయోజనం చేకూర్చేందుకే ఈ దాడి జరుగుతోందని ఆ పత్రిక వ్యాఖ్యానించింది. భారతీయ కంపెనీల విశ్వసనీయతను దెబ్బతీసి అనుమానాలు వ్యాప్తి చేసేందుకు, నిధులు సేకరించకుండా దెబ్బతీసేందుకే ఈ దాడి జరుగుతోందని పేర్కొంది.బలంగా పెనవేసుకున్న సాంస్కృతిక, కార్పొరేట్ ఆధిపత్యాన్ని ఎదుర్కోవడం కష్టమే. అయితే అంత మాత్రాన ఏమీ జరగదని, ప్రశ్నించడం అవసరం లేదని ఊరుకోగలమా? ప్రస్తుతం సంభవిస్తున్న పరిణామాలు కేవలం అదానీ భవిష్యత్‌కు సంబంధించినవి మాత్రమే కావు. మోదీ సర్కార్ అనుసరిస్తున్న కార్పొరేట్ పాలనకు సంబంధించినవని కూడా స్పష్టంగా చెప్పవచ్చు. దేశ మౌలిక సదుపాయాలను కొద్దిమంది సంపన్నులకు స్వహస్తాలతో అప్పగించి, దాన్నే ఆత్మనిర్భరత, దేశ భక్తి, అభివృద్ధికి నమూనాగా చెప్పుకుంటున్న మోదీ సర్కార్ నిజాయితీకి సంబంధించిన వ్యవహారమది.అందుకే హిండెన్ బర్గ్ నివేదిక వచ్చినప్పటి నుంచీ ప్రభుత్వంలో నీరవ నిశ్శబ్దం నెలకొంది. విచిత్రమేమంటే ప్రతి నెలా 'మన్ కీ బాత్' పేరిట ఉపన్యాసాలు ఇస్తూ, ప్రతి రోజూ ఏదో ఒక ప్రసంగం చేసే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇంతవరకూ ఈ విషయంపై ఏమి మాట్లాడాలో తేల్చుకోలేకపోతున్నారు. భావోద్వేగాలతో ముడిపెట్టి ఏదో ఒకటి ఎప్పటిలా మాట్లాడినా హాస్యాస్పదంగా మారే అవకాశాలు కూడా లేకపోలేదు. అందువల్ల పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సమాధానం ఇస్తూ ఆయన ఏమి మాట్లాడతారో అన్న విషయం ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే హర్షద్ మెహతా, కేతన్ పరేఖ్ ఉదంతాల వలే అదానీ కంపెనీ షేర్ల సంక్షోభం కేవలం స్టాక్ మార్కెట్ వ్యవహారం కాదు. అది భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన విషయం. 1992లో హర్షద్ మెహతా నకిలీ బ్యాంకు రసీదుల ద్వారా భారీ రుణాలు తీసుకుని ఆ డబ్బును షేర్ మార్కెట్‌లో మదుపు చేసి షేర్ల ధరలు భారీగా పెరిగేందుకు కారణమయ్యారు. పలువురు పారిశ్రామికవేత్తలు కూడా ఇందుకు దోహదం చేశారు. ఇది బయటపడడంతో బ్యాంకులు రూ. 1800 కోట్ల మేరకు నష్టపోయాయి. ఆనాడు విపరీతంగా హంగామా సృష్టించిన బిజెపి, నాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. 'ఇందిర అవినీతికి వ్యతిరేకంగా లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించినట్లే, బోఫోర్స్ కేసులో రాజీవ్‌పై విపిసింగ్ పోరాడినట్లే, అవినీతికి వ్యతిరేకంగా బిజెపి శంఖారావం ఊదుతుంది' అని ఆనాడు బిజెపి నేత అద్వాణీ ప్రకటించారు. ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ద్వారా దర్యాప్తు చేయించేవరకూ బిజెపి ఊరుకోలేదు. హర్షద్ మెహతా వ్యవహారం కంటే కొన్ని వేల రెట్లు పెద్దదైన అదానీ బాగోతంలో జెపిసి కాదు కదా కనీసం మాట్లాడడానికి కూడా ప్రభుత్వం సిద్ధపడకపోవడాన్ని ఏమనాలి? అదే కేతన్ పరేఖ్ అనే మరో స్టాక్ బ్రోకర్ 2001లో అదానీ వంటి ఇతర వ్యాపారులతో కలిసి మళ్ళీ షేర్ మార్కెట్ ధరలు కృత్రిమంగా ఆకాశాన్నంటేందుకు కారణమైనప్పుడు వాజపేయి ప్రభుత్వం జెపిసి ద్వారా విచారణకు ఆదేశించింది. రిజర్వు బ్యాంకు, సెబి, సిబిఐ వంటి సంస్థలు బలంగా పనిచేయడంతో హర్షద్ మెహతా, కేతన్ పరేఖ్ ఇద్దరూ విచారణకు గురై జైలు పాలయ్యారు. ఇప్పుడు మహాభూతంలా కనిపిస్తున్న అదానీ కుంభకోణంపై ఆయనకు వ్యతిరేకంగా ఒక్క ఫైలు అయినా కదులుతుందా అన్నది సందేహాస్పదమే.నిజానికి అదానీ వ్యాపార లావాదేవీలపై దాడి భారత దేశంపై దాడి కాదు..

# గిరిజన ప్రాంతాల్లో హైడ్రో బాంబు



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో డిసెంబర్ మొదటి వారంలో పర్యటించారు. ఆ తర్వాతే జగన్ క్యాబినెట్ అదానీ గ్రీన్ ఎనర్జీకి హైడ్రో పవర్ ప్రాజెక్టు అప్పగించాలని నిర్ణయించింది. 2023 బడ్జెట్‌లో నేషనల్ గ్రీన్ ఎనర్జీకి రూ.19,500 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రహదారి, భూమి ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పించాలని, ప్రాజెక్టు ఏర్పాటుకు కొనుగోలు చేసే నిర్మాణ యంత్రాల సామాగ్రిపై 100 శాతం జిఎస్టీ మినహాయింపు ఇవ్వాలని కార్పొరేట్ సంస్థల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది.అల్లూరి జిల్లా చింతపల్లి మండలం ఎర్రవరం, అనంతగిరి మండలం పెదకోట, చిట్టంపాడు, గుజ్జెలి ప్రాంతాల్లో సుమారు 5500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. దీనివల్ల పచ్చని అడవి జలసమాధి అయ్యే ప్రమాదముంది. ఆంధ్రప్రదేశ్ నూతన పునరుద్ధరణ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెట్ క్యాప్)ను నోడల్ ఏజెన్సీగా ఏర్పాటు చేసి కార్పొరేట్ కంపెనీలకు అటవీ సంపదను దోచిపెట్టడానికి ఆ ప్రాంతాల్లో 8 డ్యామ్‌లు నిర్మించనున్నారు. గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణానికి నెట్‌క్యాప్ సంస్థను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. ఇంధనశాఖ వారు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే ప్రాంతాల్లో గత 2 సంవత్సరాలుగా రహస్యంగా సర్వే నిర్వహించారు. పర్యాటకులు, పోలీసులు, అటవీశాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తదితర పేర్లతో ఫీజబిలిటీ రిపోర్టు రూపొందించడానికి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించారు. కమ్యూనికేషన్‌లో వెనుకబడిన గిరిజన ప్రాంతంలో సెల్ టవరు ఏర్పాటు చేస్తామని గిరిజనులకు మాయమాటలు చెప్పి సర్వే నిర్వహించారు.

**మోడీ రాకతో హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రకటన**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో డిసెంబర్ మొదటి వారంలో పర్యటించారు. ఆ తర్వాతే జగన్ క్యాబినెట్ అదానీ గ్రీన్ ఎనర్జీకి హైడ్రో పవర్ ప్రాజెక్టు అప్పగించాలని నిర్ణయించింది. 2023 బడ్జెట్‌లో నేషనల్ గ్రీన్ ఎనర్జీకి రూ.19,500 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రహదారి, భూమి ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పించాలని, ప్రాజెక్టు ఏర్పాటుకు కొనుగోలు చేసే నిర్మాణ యంత్రాల సామాగ్రిపై 100 శాతం జిఎస్టీ మినహాయింపు ఇవ్వాలని కార్పొరేట్ సంస్థల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది. సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలో భాగంగా పంపు స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టుకు అవసరమైన ప్రోత్సాహకాల కోసం కార్పొరేట్ సంస్థలు తహతహలాడుతున్నాయి.

**గిరిజన జీవనం విధ్వంసం**

హైడ్రో ప్రాజెక్టు ప్రాంతంలో అటవీ వ్యవసాయ ఉత్పత్తులు సేకరించుకొని గిరిజనులు జీవిస్తున్నారు. కాఫీ, పైనాపిల్, కమలా, బత్తాయి, జీడిమామిడి, చింతపండు మొదలగు ఉత్పత్తులే ప్రధాన ఆర్థిక వనరులు. పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి దిగువ ఎగువ డ్యామ్‌లు నిర్మాణం ద్వారా అటవీ, పోడు, సాగు భూములు జలసమాధి కానున్నాయి. 10 పంచాయితీ పరిధిలలో సుమారు 20 వేల ఎకరాలు, 97 గ్రామాల్లో 15 వేల మంది ప్రజలు నిర్వాసితులవుతారు. ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాన తాండవ రిజర్వాయరు, పెదకోట దిగువ ప్రాంతాన రైవాడ రిజర్వాయర్ కింద సాగు, తాగునీరును వినియోగస్తున్న వారు వేలాది మంది వున్నారు.

**ఎస్టీ కమిషన్ అనుమతి లేదు**

భారత రాజ్యాంగం గిరిజన హక్కులు, చట్టాలకు రక్షణ కవచంగా ఉంది. 5వ షెడ్యూల్డ్ ఏరియాలో మేజర్, మైనర్ ప్రాజెక్టుల నిర్మాణానికి జాతీయ ఎస్టీ కమిషన్ అనుమతి పొందాలని ఆర్టికల్ 338లో పేర్కొంది. హైడ్రో పవర్ ప్రాజెక్టు 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ రాజ్యాంగ నిబంధనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటించలేదు.

**అటవీ, గిరిజన చట్టాల ఉల్లంఘన**

ఫారెస్టు, షెడ్యూల్డు ప్రాంతంలో ప్రత్యేకమైన చట్టాలున్నాయి. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం అటవీ ప్రాంతంలో అటవీయేతర కార్యకలాపాలకు అటవీ హక్కుల కమిటీ ఆమోదం తప్పనిసరి. కానీ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల్లో సర్వే నిర్వహణకు గాని, నిర్మాణానికి గాని సుమారు 15 అటవీ హక్కుల కమిటీల నుండి ప్రభుత్వం అనుమతి పొందలేదు. పంచాయితీ రాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ (పీసా) చట్టం నిబంధనలు- 2011 ప్రకారం పీసా కమిటీలను 2014లో ప్రభుత్వం నియమించింది. వాటి కాలపరిమితి 5 సంవత్సరాలు మాత్రమే. 2019 చివరి నాటికి పీసా కమిటీ కాలపరిమితి పూర్తయినప్పటికీ నేటికీ పునరుద్ధరణ చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగానే గిరిజన ప్రాంత సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర పాలకులు చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వం పీసా కమిటీని పునరుద్ధరించి గ్రామసభ ఆమోదం తప్పని సరిగా పొందవలసి వుంది. గిరిజన శాసన సభ్యులతో రాజ్యాంగం ద్వారా నియమిత మైన గిరిజన సలహా మండలి (టిఏసి)లో కూడా చర్చించలేదు. గిరిజన మంత్రి చైర్మన్‌గా వుంటూ మౌనం వహిస్తున్నారు. పాడేరు ఎమ్మెల్యే, టిఎసి సభ్యురాలు భాగ్యలక్ష్మి సైతం వైసిపి ప్రజాప్రతినిధుల సమావేశంలో కార్పొరేట్ సంస్థలకు మద్దతు ఇవ్వాలని కోరడం దారుణం.

**బాక్సైట్ తరహాలో హైడ్రో పవర్ ప్రాజెక్టు**

నాడు చంద్రబాబు, వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఎపిఎండిసి ని నోడల్ ఏజెన్సీగా ఏర్పాటు చేసి బాక్సైట్ దోచిపెట్టడానికి రస్‌అల్‌ఖైమాతో అక్రమ ఒప్పందం చేసుకున్నారు. అయితే గిరిజన హక్కులు, చట్టాలతో పాటు తమ అస్తిత్వాన్ని రక్షించుకోవడానికి గిరిజనులు నిర్వహించిన పోరాటాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తలొగ్గింది. 'జి.ఓ నెం.97 రద్దుపై అంతర్జాతీయ న్యాయ స్థానంలో విచారణ కొనసాగుతోంది. బాక్సైట్ ఒప్పందం గిరిజన హక్కులు, చట్టాలకు విరుద్ధమ'ని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే జి.ఓ నెం.97 రద్దు సందర్భంగా ప్రకటించారు. గిరిజన మనోభావాలను వైసిపి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. నేడు అదే ప్రభుత్వం 2022 డిసెంబర్ 13న హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. అదానీ గ్రీన్ ఎనర్జీ, షిరిడి సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కడవ వారికి అప్పనంగా గిరిజన ప్రాంత సహజ సంపదను దోచిపెడుతున్నారు.

**పాఠాలు నేర్వరా !**

జోలాపుట్, మాచ్‌ఖండ్, సీలేరు తదితర ప్రాంతాల్లో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సుమారు 25 వేల మంది గిరిజనులు నిరాశ్రయులయ్యారు. సర్వస్వం కోల్పోయారు. మైదాన ప్రాంతాల్లో వలస కూలీలుగా మారిపోయారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని రావికమతం, వి.మాడుగుల, దేవరాపల్లి తదిరత నాన్‌షెడ్యూల్డ్ ఏరియా ప్రాంతాల్లో వలస వెళ్లారు. ఉద్యోగం కావాలని స్థానిక గిరిజనులు పోరాడుతున్నారు. పవర్ ప్రాజెక్టు పక్క గ్రామాలకు కూడా ప్రభుత్వం విద్యుత్ అందించలేదు. ఉపాధి కల్పన, అభివృద్ధి పేరుతో మోసపూరిత ప్రకటనలను ప్రభుత్వం మానుకోవాలి.

**ప్రజా ఉద్యమంతోనే ...**

గిరిజనుల మనోభావాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్టును రద్దు చేయాలని ఇప్పటికే గిరిజన సంఘం ఉద్యమం నిర్వహిస్తున్నది. కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఉద్యమంలో కలిసి వస్తున్నాయి. గిరిజన ప్రయోజనాలు కాపాడడానికి, జీవన వైవిధ్య రక్షణకు, హక్కులు, చట్టాల పరిరక్షణకు విశాల ఐక్య ప్రజాఉద్యమమే శరణ్యం.

# ఆ వెట్టి గొట్టెలకోక నివాళి

వాళ్ళంతా కలిసినట్లుంటూనే
కలవనివ్వని ఆధిపత్యమై
వాళ్ళంతా ఏకమవుతూ
చాపకింద నీరులా ప్రవహిస్తారు
వాళ్ళ పెదాలు మాత్రం
దేశభక్తిని రగుల్గొల్పుతాయి
ఆ దేశభక్తుల్లో
ఆ దేశం కోసం త్యాగం చేసిన వాళ్ళలో
వాళ్ళు మాత్రమే
జెండాలై రెపరెపలాడుతుంటారు
వాళ్ళు జాతీయతను
నరనరాల్లోనూ ప్రసంగాలతో
మత్తుపూతలు పూస్తూ
నొప్పి తెలియకుండా ఎక్కిస్తారు
వశీకరణకు గురైన జంతువుల్లా
తమనే బలితీసుకోబుతున్న వాళ్ళతోనే
ఒక ఉన్మాదంతో
వాళ్ళు పన్నిన వలలన్నీ విసురుతూ
గ్రూపులు గ్రూపులుగా
ఫార్వార్డవుతుంటారు
విషాదమేమిటంటే
రేపు పార్లమెంటులో బహిరంగంగా
నిన్నూ, నీ అస్తిత్వాన్నీ సమాధి
చేయబోతున్నాడని
చెప్పినా విననంతగా
ఈ గొట్టెలన్నీ వశమై'పోతాయి'

ఏ గ్రూపులోనైనా నాకు
ఆ వెట్టి మొహాలు తగిలించుకొని
వల్లించే చిలుకపలుకుల్ని వింటున్నప్పుడు
దేవుడా!
ఆ ముసుగు తొలగించగలిగే శక్తిని
నాకు ప్రసాదించమని అడగాలనిపిస్తుంది!

ఒంటరిగానే ఉంటూ
తనవెంటెవరో ఉన్నారనుకునే
స్వీయ సాంస్కృతిక విధ్వంసంతో
ఎదురయ్యే
ఆ గొట్టెల్ని చదువుతున్నప్పుడల్లా
దేవా! వీళ్ళేమిచేస్తున్నారో వీళ్ళకు
తెలియదు
వీళ్ళ అమాయకత్వాన్ని క్షమించి
వీళ్ళకు కాస్తంత వెర్రిని బదులు
కాస్తంత వివేకాన్నివ్వమని
అడగాలనిపిస్తుంది !

- దార్ల వెంకటేశ్వరరావు

# మా అస్థిత్వం పేరు అడవి

ఏ తోడేళ్లు మమ్మల్ని కొండమేకల్నిజేసీ
వెంటాడుతున్నాయి ?
ఏ పెద్దపులులు మమ్మల్ని అడవి జింకల్ని జేసీ
వేటాడుతున్నాయి ?
ఏ గండభేరుండాల రెక్కలల్లార్పుకు
మా కాళ్ల కింద నేల కదలబారుతోంది?
పొగబెట్టి పట్టునుండి తేనేటీగల్ని తరిమినట్టు
పుట్టి పెరిగిన నేలమీంచి
మమ్మల్ని తరుమిగొడుతున్నదెవరు?
తరాల పురిటి జ్ఞాపకాలు తలకెత్తుకొని
ఉభికే దుఃఖాన్ని ఉగ్గబట్టుకొనీ
యీ పచ్చనికొండలమీంచి ఎక్కడికని పొమ్మంటారు?
బొందిలో ప్రాణాలు యిక్కడే విడచి
నడచే శవాలమై ..
చితిలోంచి లేచే పొగమేఘాలమై ..
దిక్కులపట్టి ఎక్కడికని ఎగిరిపొమ్మంటారు
నెపం అభివృద్ధి మీదపెట్టి
అడవికి మమ్మల్ని దూరంజేస్తున్న వాడెవడో
వాడి అభివృద్ధి మీద మన్నుబడ ..
వాడి హైడ్రో పవర్ ప్రాజక్టులు ఆవిరైపోనూ ..
మా పీసాచట్టం పీక పిసికేసాక ..
మా ఐదవషెడ్యూల్ అటవీచట్టాల్ని అడుగేసి మట్టేసాక ..
కాట్లో కొరివిలా మండుతోందివాల కొయ్యూరు
చింతనిప్పులు చెరుగుతోంది చింతపల్లి
బందూకుల మధ్య బందీయైపోయింది గొందిపాకల
చావుశంఖం పూరిస్తోంది సమగిరి
ఎర్రిచూపులు చూస్తోంది ఎర్రవరం
అల్లకల్లోలమైపోతోందివాల అల్లూరి జిల్లా
యిది ఆదివాసీ చేసే ఆకలి పోరాటం
చచ్చిన పక్షిరెక్కలా కాలిపోయిన పోడు వదిలి
దుఃఖమంతా ఒకచోట పోగేసినట్టున్న గూడువదిలి
పిల్లాజెల్లా లొల్లాడి కట్టుకొనీ ..
గొడ్డూగోదా వెంటబెట్టుకొనీ ఎక్కడికని పొమ్మంటారు?

ఏడ్చి ఏడ్చీ కంటిచెరువులో
యింకిపోయాయి నీళ్లు
చిగురాకుల్లా స్వచ్ఛంగా బతికిన వాళ్లం
ఎండుటాకులైరాలి ధూళిధూసర దేహాలతో
కార్పోరేట్ పెనుగాలికి కొట్టుకుపోతున్నాం
వనాల్లో బతికిన వాళ్లం నాగరిక జనాల్లో
ఎలా బతుకుతాం?

## బడి బయట ఉన్న పిల్లలను వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేర్పించాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 8 (ప్రజా పాలన ప్రతినిధి): నాడు –నేడు కార్యక్రమం కింద పాఠశాల ల అభివృద్ధికి చేస్తున్న పనులను ప్రతి సోమవారం ఫోటోలు తీసి ఆన్లైన్లో లోడ్ చేయాలి సంబంధిత మండల విద్యాధికారులను మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండలాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులు చేసిన పనులను ప్రతి సోమవారం సాయంత్రం కల్లా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి అన్నారు. తద్వారా పనుల పురోగతి అంచనా వేయవచ్చు అన్నారు. ఫోటోలు అప్లోడ్ చేసే కార్యక్రమంలో జిల్లాను ప్రథమ వరసలో ఉంచే విధంగా కృషి చేయాలి అన్నారు. జిల్లాలో ఇంకా 2961 మంది బడి బయట పిల్లలు ఉన్నారని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆయా పిల్లలను సంబంధిత పాఠశాలలలో చేర్పించే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ల నిర్వహణకు ప్రభుత్వానికి ప్రతిపాదన లు పంపే విధంగా అంచనాలను తయారు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్య , ఏపీడబ్ల్యుఐడీసీ రమేష్ , పిడి డి ఆర్ డి ఎ బాలు నాయక్, సర్వ శిక్ష అభియాన్ డి ఈ విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిసి క్యాడెట్ కుందుర్తి కిషోర్ అభినందించిన ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాల యాజమాన్యం...



పల్నాడు జిల్లా. నరసరావుపేట: ఫిబ్రవరి 8 (ప్రజా పాలన ప్రతినిధి): రాయలసీమ, పల్నాడు ప్రాంతంలో ఎంతోమందికి విద్యా అవకాశాలు కల్పించిన శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాడెట్ కుందుర్తి కిషోర్ ను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. జనవరి నెల 26వ తేదీన న్యూఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన 74 వ గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు నరసరావుపేట సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలకు చెందిన విద్యార్థి కుందుర్తి కిషోర్ ఎంపికై అత్యంత ప్రతిభ కనబరిచి ఉన్నత అధికారుల చేత గుర్తింపు పొందిన నేపథ్యంలో బుధవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కుందుర్తి కిషోర్ ను కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయ గుప్త ప్రిన్సిపాల్ సోము మల్లయ్య ఎన్సిసి మేజర్ బిఎస్ఆర్కే రాజు లు ఘనంగా సత్కరించారు. మరెన్నో ప్రదర్శనలు ఇచ్చి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఎన్సిసి క్యాడెట్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో సమస్యలు కోకొల్లలు

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు.



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి): నియోజకవర్గంలో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.సమస్యలను పరిష్కరించేందుకు అధికార పార్టీ నాయకులకు ఏ మాత్రం తీరిక లేదన్నారు.మంగళవారం సాయంత్రం పట్టణంలో స్థానిక 04 వ వార్డు పరిధిలోని వనసతోట,నాగూర్ వలి టాకీస్,చిలకలూరిపేట రోడ్డు ప్రాంతాలలో స్థానిక టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ,నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి సొంత సంపాదన పై ఉన్న ప్రజా సమస్యల పై లేదన్నారు.ఎన్నిమార్లు అధికారులకు మొరపెట్టుకున్న ప్రయోజనం లేదన్నారు.సాక్ష్యాత్తు జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు.అన్ని శాఖల్లోనూ అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో బాధితులకు అన్యాయం జరుగుతుందన్నారు.పట్టణంలో టిట్కో ఇళ్లకు సంబంధించి రూ.50 వేలు డబ్బులు కట్టించుకొని వాళ్ళ పేర్లు లబ్దిదారుల నుండి తొలగించడం అక్రమమన్నారు.కనీసం దీని పై వివరణ ఇచ్చే సమయం కూడా మున్సిపల్ అధికారులకు లేదన్నారు.అదే విధంగా ఎన్నో ఏళ్ళ నుండి జీవనం సాగిస్తున్న వారి పై చిరు వ్యాపారల పై అధికారులు దౌర్జన్యం చేసి వారి జీవన భృతిని సైతం లేకుండా చేస్తున్నారని తెలిపారు.భవిష్యత్తుల్లో ప్రజలు తప్పకుండా అధికార పార్టీకి,వారికి వత్తాసు పలికిన అధికారులకు బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంద్రతి సాంబయ్య,మహ్మద్ రఫీ,జిక్రియా,పాముూరి శ్రీను,సుంకర ఉమా టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన సైనికులకు అండగా జనసేన





జి.కొండూరు:ఫిబ్రవరి 08 :(ప్రజా పాలన న్యూస్): ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కీ"శే రెడ్డి రంగారావు ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసేన పార్టీ కార్యకర్త కీ"శే రెడ్డి రంగారావు కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ నాయకులు ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ,మైలవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ),జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు చేతుల మీదగా అందించారు.ఈ సందర్భంగానే మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ), పత్రిక ముఖంగా మాట్లాడుతూ,రెడ్డి రంగారావు కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలిచిందన్నారు. అలాగే భారదేశ చరిత్రలోనే ఏ పార్టీ చేయనటువంటి నిర్ణయాన్ని పవన్ కళ్యాణ్ తీసుకున్నారన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర మొత్తం మీద 100 మంది జనసైనికులు మరణిస్తే, ఒక్కొక్కరికి 5లక్షలు చొప్పున,5 కోట్ల రూపాయలను అందజేయడంమే కాకుండా,296 మంది యాక్సిడెంట్ లకు జనసైనికులు గురి అవుతే, ఆసుపత్రులలో చిన్న,చిన్న దెబ్బలతో వైద్యం చేయించుకుంటున్నా,వారికీ ఒక్కొక్కరికి 50వేలు చొప్పున, దాదాపు 296 మందికి కోటిన్నర ఇవ్వడం జరిగిందన్నారు. ఏ ఆపద వచ్చిన మాటలతో కాకుండా,చేతులతో నిరూపిస్తున్న పార్టీ జనసేన పార్టీ అన్నారు. ప్రభుత్వం చేయాల్సిన పని ప్రభుత్వంతో సమాంతరంగా, ప్రభుత్వం పట్టించుకోకపోయి నా,నేనున్నానంటూ భరోసా ఇస్తూ 3వేల కౌలు రైతులకు లక్ష రూపాయలు చొప్పున ఇచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజల బాగోగులు తెలిసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ఒక్కడే అన్నారు. ప్రజలందరూ పవన్ కళ్యాణ్ నాయకత్వం కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో జనసేన పార్టీ మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళుతుందని,స్వచ్ఛమైన పాలన అందించే వ్యక్తి పవన్ కళ్యాణ్ మాత్రమే నని,ప్రతి జనసేన కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని,మైలవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వర రావు,బొలియాశెట్టి శ్రీకాంత్, రావి సౌజన్య,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలపాలెం జనసేన పార్టీ ఎంపీటీసీ పోలిశెట్టి తేజ,గ్రామ అధ్యక్షుడు తిరుమల శెట్టి పవన్, చెల్లు చిన్నస్వామి నాగబాబు, చెరుకుమల్లి సురేష్,ఎర్రంశెట్టి నాని,శీలం బ్రహ్మయ్య,కోలా రాజు,ఎర్రబెల్లి నరసింహారావు, బుల్లా రాజు,మరియు జిల్లా, మండల,గ్రామ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ పై అవగాహన సదస్సు..: సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం నందు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ మొదలగు పత్రాలు జారీచేయు విషయాలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి మాట్లాడుతూ ప్రజలలో మార్పుతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసు వారు, ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు జరుగుతున్నాయి. 18 ఏళ్ళు దాటని పిల్లలకు వాహనాలు ఇవ్వడం పెద్దవాళ్ళ తప్పే అవుతుందని అలా చేయరాదని చెప్పారు. హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల తీవ్రత తగ్గించవచ్చని అన్నారు. పరిమిత వేగంతో, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అవసరమైన పత్రాలతో వాహనాలు నడపడం వల్ల అనేక సమస్యలు నివారించవచ్చని అన్నారు. ప్రాణం, జీవితం విలువను తెలుసుకుని ఎవరికి వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే దిశగా చర్చలు జరిగాయి.ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా డి.టి.ఓ కె.ఎస్.ఎం.వి.కృష్ణా రావు, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా డి.టి.ఓ డి. అశోక ప్రతాపరావు, రాజమహేంద్రవరం డీ.ఎస్.పీ. ట్రాఫిక్ కె.వి.ఎన్.వి.ప్రసాద్, తూర్పు గోదావరి జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సబిత, అల్లూరి సీతారామరాజు జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి. ఆనంద రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జె. మహేశ్, పోలీసు అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు, వార్డు సెక్రెటరీలు, వాలంటీర్లు, వివిధ ఎన్.జీ.ఓల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి ప్రతిపాదించిన ప్రాంతంలో పర్యటించిప కలెక్టర్ మాధవీలత



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిది: స్కూటర్ పై కలెక్టర్ మాధవీలత, మోటర్ సైకిల్ పై జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ పరిశీలన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కోసం గుర్తించిన ప్రాంతాన్ని పరిశీలించి తగిన సూచనలు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె . మాధవీలత తెలిపారు.బుధవారం కోరుకొండ మండలం కాపవరం, బూరుగుపూడి గ్రామాల పరిధిలో 25 వేల మంది లబ్ధిదారుల కోసం ఇళ్ళ స్థలాలు పంపిణీ కి గుర్తించిన 586 ఎకరాల భూమిని జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క పేద వానికి సొంత ఇంటి కల సాకారం చేయవలసిన బృహత్తరమైన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇప్పటికే నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ కార్యక్రమంలో భాగంగా స్థలాలు ఇస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల సాకారం ధ్యేయంగా దరఖాస్తు చేసుకున్న 90 రోజులలో ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బూరుగుపూడి, కాపవరం గ్రామాల్లో గుర్తించిన ప్లాట్స్ ను రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, కోరుకొండ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. లే అవుట్ ల అభివృద్ధి, స్థలాలు కేటాయింపులు తదితర అంశాలపై మండల స్థాయి అధికారులు, రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ , రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రాంతంలో వొచ్చే కాలనీ కి చెందిన రహదారి, త్రాగు నీటి వ్యవస్థ, మెరక పనులు చేయడం క్షేత్ర స్థాయి లో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.తొలుత జగనన్న కాలనీ కోసం ప్రతిపాదించిన ప్రాంతానికి చేరుకున్న కలెక్టర్ సచివాలయ కార్యదర్శి స్కూటర్ పై కలెక్టర్ మాధవీలత, మోటర్ సైకిల్ పై జాయింట్ కలెక్టర్, దినేష్ కుమార్ పరిశీలన చెయ్యడం గమనార్హం. ఈ లే అవుట్ కు చెందిన ఇళ్ళ స్థలాల లే అవుట్ మ్యాప్ పాయింటింగ్, రహదారి మార్గాలు ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన గురించి మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ పై జేసీ తో కలిసి కలెక్టర్ సమీక్ష చేసి, దిశా నిర్దేశం చేశారు.లే అవుట్ లేవలింగ్ పనులు, ఏ మార్గం లో రహదారి పనులు చేపట్టడం ద్వారా ఇంటి నిర్మాణం కోసం తరలించే సామగ్రి సరఫరా చేయడం సులభం అవుతుందనే దిశలో దశల వారీగా చేపట్టే ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.ఈ పర్యటన లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, కోరుకొండ మండల తహశీల్దార్ పి. పాపారావు, ఇరిగేషన్ ఏ ఈ శివ ప్రసాద్ , ఇతర మండల అధికారులు, సర్వేయర్లు, బురుగుపూడి, కాపవరం సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి ద్వారపాలక ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ దంపతులు



వీరులపాడు ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి:మండలపరిధిలోనిపెద్దాపురం గ్రామంలో శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ నవీకరణ, విగ్రహ జీవద్వజ మరియు ద్వారపాలక ప్రతిష్ట మహోత్సవాలలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు దంపతులు పాల్గొ న్నారుస్వామివారి ఆలయంలో అగ్ని ఆరాధన, అగ్ని మథన, మూర్తులకు క్షీరాధివాసము కార్యక్రమాల్లో స తీ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారుఎమ్మె ల్యే దంపతులను ఆలయ పండితులుసత్కరించి, వే దాశ్వీరచనాలు అందజేశారుఈ కార్యక్రమంలో ఎం పీ పీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చై ర్మన్ లు ఆవుల రమేష్ బాబు, బొమ్మిశెట్టి భాస్కర రా వు మరియు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఫిబ్రవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఉక్కు కళావేదిక నం దు పట్టణానికి చెందిన శ్రీరాం బోస్ కుమార్తె, అల్లుడు అయిన వరాగాని గోపి – జయశ్రీ దంపతుల కుమార్తె ఓణీల వేడుక కార్యక్రమంలో టీడీపీ జాతీయ కోశాధి కారి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని చిన్నా రికి అక్షింతలు వేసి దీవించిన , శ్రీదేవి (అమ్మాజి) దం పతులుఈ కార్యక్రమంలో పబ్బిశెట్టి బాబ్జీ, శ్రీరాం లా లు తదితరులు పాల్గొన్నారు.

## వట్టి వసంత కుమార్ సంతాప కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



భీమడోలు ఫిబ్రవరి 8 ప్రజాపాలన ప్రతినిధి:ఉం గు టూరు ఎమ్మెల్యేగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గ్రామీ ణాభివృద్ధి శాఖా మంత్రిగా,పర్యాటక శాఖా మంత్రిగా ఎనలేని సేవలు అందించి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన రాజకీయ నాయకులు వట్టి వసంత్ కుమార్ అని ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు,ఇటీవల కాలంలో వారు స్వర్గస్తుల వ డం దురదృష్టకరమని అన్నారు,నేడు వారి దశదిన కార్య క్రమం సందర్భంగా ఏలూరు జిల్లా భీమడోలు మండ లం పూళ్ళ సమీపంలోని పురంలో వారి స్వగృ హం వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో పా ల్గొని వారి చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పిం చారు.

## మాజీమంత్రి వట్టికి గ్రంధి నివాళులు



భీమవరం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ సంతాప సభ బుధవారం ఆయన స్వగ్రామమైన పూళ్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ వసంత కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి వసంత్ కుమార్ తో తనకు గల అనుభవాలను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు.

# విదేశీ విద్యను దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం



నరసాపురం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వం విదేశీ విద్యను పేద, మధ్య తరగతి ప్రజలకు దూరం చేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, బీసీ సెల్, బీసీ సాధికారిక కమిటీల ఆధ్వర్యంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొప్పాడ రవీంద్రనాథ్, తాడివాడ రమేష్ బాబు తదితరులు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో విదేశీ విద్య పథకంలో భాగంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన 4,923 మంది విద్యార్థులను విదేశాలకు పంపడం జరిగిందని జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గత మూడున్నర సంవత్సరాలలో కేవలం 213 మంది విద్యార్థులను మాత్రమే విదేశీ విద్య ద్వారా విదేశాలకు పంపించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. గత తెదేపా ప్రభుత్వం రూ. 350 కోట్లు విదేశీ విద్యకు ఖర్చుపెడితే ఈ ప్రభుత్వం 19 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేసి దాని ప్రచారానికి 20 కోట్లు ఖర్చుచేశారని వారు దుయ్యబట్టారు. ఆనాడు చంద్రబాబునాయుడు విదేశీ విద్య పథకానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెడితే నేటి ప్రభుత్వం వైఎస్ జగన్ పేరు పెట్టుకున్నారని ప్రభుత్వానికి అంబేద్కర్ మీద ఉన్న గౌరవం ఇదేనా అని వారు ప్రశ్నించారు. విదేశీ విద్య ద్వారా గత తెదేపా ప్రభుత్వంలో అనేకమంది లబ్ధి పొందారని నేడు వైసిపి ప్రభుత్వం దానికి తూట్లు పొడుస్తూ టాప్ 200 యూనివర్సిటీలలో క్వాలిఫై అయినవారికి మాత్రమే ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, శెట్టిబలిజ జిల్లా సాధికారిక కమిటీ చైర్మన్ కదలి మోహన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమాని హేమంత్, నియోజవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు బర్రె మురళి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడివాడలో నీ విజయాని ఎవరు అపలేరు: మాజీ ఎమ్మెల్యే రావిని దీవించిన వృద్ధ తల్లులు



గుడివాడ : గుడివాడ ప్రజల కోసం నీవు చేస్తున్న పోరాటం ఎంతో గొప్పది దేవుడు నీవు చేస్తున్న మంచి పనులకు తప్ప కుండ నీకు విజయాన్ని అందిస్తాడని మమత వృద్ధుల అశ్రమంలోని వృద్దులు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును దివించారు. బుధవారం స్థానిక 32వ వార్డులో టిడిపి వార్డు నాయకులు సత్యప్రసాద్, గొర్ల పాండురంగారావు, సూరపనేని బాబిల ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా రావి ఇంటింటికీ తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనుసారిస్తున్న విధనల వల్ల ప్రజలు ఏవిధంగా నష్టపోతునరో తెలిపారు. ఈ సందర్బంగా వార్డు మహిళలు రావికి పూర్తిస్థాయి మద్దతు తెలుపుతు వచ్చే ఎన్నికల్లో నీ విజయాన్ని ఎవరు అపలేరని దివించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పడాల్రు సాంబయ్య,చల్లగుళ్ళ వెంకటేశ్వరరావు, ఆదినారయణ, మధుసుదనరావు, శొంఠి రామకృష్ణ,బుజ్జి, రెడ్డి అప్పారావు, నీరుడు సురేష్, కోలవెను గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు స్టేషన్ ఎస్ ఇ ఏసుబాబు తో నాకు ప్రాణహాని ఉంది: విన్నకోట వాసి



మచిలీపట్నం : ప్రజాపాలన ఫిబ్రవరి 08 :గుడ్లవల్లేరు స్టేషన్ ఎస్ ఇ ఏసుబాబు తో నాకు ప్రాణహాని ఉంది నన్ను కాపాడండి అంటూ జిల్లా ఎస్పీ జాషువా ను ఆశ్రయించిన విన్నకోట వాసి.సమాజంలో అన్యాయం పై న్యాయం కోరుతూ అధికారుల దృష్టికి సంబంధించిన అంశాలను తీసుకెళ్తు వుంటాను..ఈ క్రమంలో నాకు అనేక మంది శత్రువులు అయ్యారు.ప్రాణహాని ఉందంటూ హైకోర్టు ను ఆశ్రయించగా రక్షణ కల్పించామని కోర్టు ఆర్డర్ వేయగా ఆ కాపీ ని గుడ్లవల్లేరు ఎసై కి అందించి రక్షణ కోరగా అందరిమిద ఫిర్యాదులు చేస్తావ్ నికేంటి రక్షణ ఇచ్చేది లేదంటూ కన్నీరుమున్నీరుగా విలపించిన ఫిర్యాదుదారుడు గాలింకి నాగేంద్ర.ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇస్తానని తెలిపిన ఫిర్యాదుదారుడు.నాపై నిన్న రాత్రి కొందరు దాడిచేయగా ప్రాణ భయంతో స్టేషన్ కి వెళ్లగా చావలేదుగా అంటూ వ్యంగ్యంగా మాట్లాడి నా ఫిర్యాదు సైతం తీసుకొనని వెల్లగొట్టాడు..

## 10వ రోజుకు చేరిన జనంలోకి జనసేన



నరసాపురం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా10వ రోజు బుధవారం నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్ గ్రామ పంచాయితీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యుడు, నియోజకవర్గం ఇంచార్జ బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యలు పరిష్కారానికి వారికి జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గ్రామంలో ముఖ్యంగా త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా సమస్యల పరిష్కారానికి ప్రజల తరఫున జనసేన పార్టీ ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లాటి గోపీకృష్ణ, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, మేడిది సౌజన్య ప్రభాకర్, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, దూది బాబు, ఉప్పులూరి రాంబాబు, లక్కు బాబి, దాసరి కృష్ణాజి, ఆంద్రాజు నాగరాజు, బళ్ల హనుమంతు, పులపర్తి రాంబాబు, అద్దంకి రాధాకృష్ణ, రమణి, చిన్నారి, బర్రె కుమారస్వామి, రావూరి రాజు, పోతుల తాతాజీ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జగన్ విదేశీవిద్య పథకంలో మోసం




భీమవరం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థులకు విదేశీవిద్య పథకం అందకుండా మోసం చేస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం పట్టణ తెదేపా కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెదేపా నేతలు తాసిల్దారుకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు పేద విద్యార్థులు 4,923 మందికి విదేశీవిద్యా పథకం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి రూ 10 లక్షల చొప్పున రు 364.98 కోట్లు మొత్తం చెల్లించడం జరిగిందని ప్రస్తుత జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలుగా ఆపథకాన్ని పక్కనపెట్టి ప్రస్తుతం 213 మంది విద్యార్థులకు రూ19 కోట్లు చెల్లించి గొప్పగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. జిల్లాపార్టీ అధికారప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ రివర్స్ పరిపాలన చేస్తున్న జగన్ కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే విదేశీవిద్యా పథకాన్ని వర్తింపజేసి ఇచ్చిన రూపాయల కంటే 50 కోట్లు ప్రకటనలు ఇవ్వడాన్ని తప్పు పట్టారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాత సురేష్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీవిద్యాదీవెన పథకం పేరును మార్చి జగన్ తన సొంతపేరుతో ఈపథకాన్ని అమలు చేయడం అంబేద్కర్ ను అవమానపరచడమేనని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గంటా త్రిమూర్తులు, పంతం వెంకటసతీష్, మాంతి గణపతి, వీరమల్లు సూరిబాబు, మల్లువలస రాము, ఎస్కే రబ్బాని, ఎండి ఫిరోజ్, లంకి చిన్ని, సతివాడ హరిబాబు, దొంగ వెంకటేశ్వర్లు, పడమటి నరసింహమూర్తి, నేదునూరి గంగాధర్, కదలి వాసు, మద్దుల మూర్తి, పడమట సోమేశ్వరరావు, మండవల్లి ఈశ్వర్, చింతపల్లి బాలాజీ, అంగర వెంకటేశ్వరరావు, ఎలమంచిలి శ్రీనివాస్, కాపా అమరబాబు, బొక్కా శ్రీనివాస్, గూడూరి సుబ్బారావు, ములుగుర్తి శివాని, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా చిలకల రత్తయ్య




పల్నాడు జిల్లా నరసరావుపేట ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి): బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా చిలకల రత్తయనం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ తెలిపారు.మంగళ వారం సాయంత్రం సత్తెన పల్లి రోడ్ లో గల స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ నరసరావుపేట పట్టణ అధ్యక్షులు మరియు నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రంగిశెట్టి రామ కృష్ణ అధ్యక్షత నా నరసరావు పేట పట్టణ కార్యవర్గ సమావేశం మరియూ నరసరావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు , కార్యకర్త ల సమావేశం నిర్వహించడం జరిగింది. తొలుత రంగిశెట్టి రామ కృష్ణ ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లోని పలు అంశాలు, కేటాయింపుల పట్ల హర్షం వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ అధ్యక్షోపన్యాసం చేయడం జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునుగుళ్ళ రవిశంకర్ పార్టీ సంస్థాగత బలోపేతం చేయడానికి అవసరమైన సూచనలు చేయడం జరిగింది. అనంతరం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ గురించి మాట్లాడుతూ దేశ అభివృద్దే లక్ష్యం గా సాధికారత స్వావలంబన దిశ గా దేశాన్ని నడిపించే విధం గా బడ్జెట్ ఉందని, ఆంధ్ర ప్రదేశ్ కు గణనీయ స్థాయి లో బడ్జెట్ కేటాయింపు చేయడాన్ని స్వాగతించారు.భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ బడ్జెట్ పై అవగాహన పెంపొందించుకొని ప్రజలకి అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గుడిపల్లి కృష్ణ మోహన్ శర్మ మరియు కామినేని హనుమంతరావు పార్టీ భవిష్యత్ కార్యక్రమాలను తెలియ జేశారు.అనంతరం సీనియర్ నాయకులు అడపా గుర్నాధ రావు , కాకుమాను కోటేశ్వర రావు బడ్జెట్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో రం గిశెట్టి రామ కృష్ణ , చిలకల రత్తయ్య ని నరసరావుపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గా నియమించి నియామక పత్రంఅందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేడికొండ సత్యానంద్ , %ంషి% మోర్చ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఇత్తడి కిరణ్, %శీఎషి% మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంఖుల చంద్ర శేఖర్, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమ్మ జిలానీ , %ంషి% మోర్చ జిల్లా అధ్యక్షులు మేళం మధు బాబు, సీనియర్ నాయకులు దేవీశెట్టి శ్రీనివాస గుప్త , రొంపిచర్ల మండల అధ్యక్షులు కాటా అంజనా రెడ్డి , నరసరావుపేట రూరల్ అధ్యక్షులు చంద్ర సత్యనారాయణ , పట్టణ యువ మోర్చ అధ్యక్షులు దారా వెంకట సుబ్బరాయ గుప్త , %ంషి% మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పగూడిసె సురేష్,మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి షేక్ హాసన్,%ాజ% మోర్చా గణేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలమ సంఘం సేవలు అభినందనీయమం: మున్సిపల్ కమిషనర్



గుడివాడ : వెలమ సంక్షేమ సంఘం సేవలు నిరుపనమాని మునిసిపల్ కమిషనర్ వి. మురళీకృష్ణ అన్నారు. బుధవారం వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతినెలా జరిగే వెలమ సామాజిక పెన్షన్ కార్యక్రమంలో 28 మంది లబ్ధిదారులకు మునిసిపల్ కమిషనర్ మురళీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గంటా ఆనంద్, గుల్లిపల్లి ప్రభాకర్‌రావు, వర్రీ శ్రీనివాస్‌రావు, వంగపండు బాబు, ముక్కల అప్పారావు, అల్లు లక్ష్మణరావు, మడక ప్రసాద్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ తెలుగు మహిళా కార్యదర్శి: అంకేంఇందిరా ప్రియదర్శిని



జి.కొండూరు:ఫిబ్రవరి 08:(ప్రజాపాలన న్యూస్):మండల కేంద్రమైన జి.కొండూరులో బుధవారం టిడిపి తెలుగు మహిళా కార్యదర్శి అంకేం ఇందిరా ప్రియదర్శిని పత్రికా ముఖంగా మాట్లాడుతూ,ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీ, కాపులకు విదేశీ విద్య ద్వారా న్యాయం చేసింది చంద్రబాబు హయాంలోనే అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులకు విదేశీ విద్య పూర్తిగా దూరం చేసాడని,ప్రజలంతా కుడా ఒకసారి ఆలోచన చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హాయంలో 4,923 మందికి విదేశీ విద్య అందిస్తే, జగన్ మోహన్ రెడ్డి కేవలం 213 మందికి మాత్రమే ఇచ్చారన్నారు.ఇక్కడే అర్థం అవుతుందని,టిడిపి పార్టీ ప్రజల పక్షాన పార్టీ అని,జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ద్రోహి అని అంకేం ఇందిరా ప్రియదర్శిని ధ్వజమెత్తారు.అలాగే ఎస్సీ ఎస్టీ,బీసీ,వర్గాల విద్యార్థులే కాక,కాపు, మైనారిటీ వర్గాల్లో కూడా ప్రతిభ ఉన్న విధ్యార్థులుకు అండగా నిలవాలని ఈ పథకాన్ని అమలు చెయ్యడం జరిగిందన్నారు.ధనిక కుటుంబాలకు చెందిన వారు విదేశాల్లో చదువుకుంటున్న రోజుల్లో,పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుడదనే ఉద్దేశంతో,వారి చదువు భారం కాకుండా ఉండేటందుకు,కుటుంబం మీద భారం పడకుండా ఉండేటందుకు చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని తీసుకు వచ్చారన్నారు.ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారని, మూడున్నర సంవత్సరాల తర్వాత ప్రారంభం చేసి ఎన్నో నిబంధనలు పెట్టీ కేవలం 213 మందికి ఇవ్వడం కడుశోచనీయమన్నారు. టిడిపి హాయంలో హర్వత కలిగిన ప్రతి పేదవాడికి ప్రతి ఒక్కరికి పథకం అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

## శివారు భూములకు కూడా సాగునీరు అందించాలి



నరసాపురం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :రైతులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చెయ్యాలని సబ్ కలెక్టరు ఎం.సూర్యతేజ ఆదేశించారు.బుధవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో నీటిపారుదల, వ్యవసాయం, డ్రైనేజీ, ఆర్.డబ్లు.యస్, మత్స్యశాఖ, రెవెన్యూ శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ శివారు భూములకు కూడా సాగునీరు అందించాలని ఏవిధమైన ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. వంతులవారీ విధానాన్ని అనుసరించి డ్యూటీలలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి నీటిని సక్రమంగా భూములకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత టీములు అక్రమంగా కాలువలు, చానల్స్, పైపులు, క్రాస్ బండ్ల ద్వారా నీటిని వినియోగించకుండా ఆపాలని ఆ విధంగా చేసినట్లయితే వారి యొక్క ఇంజన్లను సీజ్ చేయాలని సబ్ కలెక్టరు ఆదేశించారు. నీటిని అనాధికారకంగా చేపలు, రొయ్యల చెరువుల రైతులు వాడకుండా నిరోధించుటకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు అవసరాల నిమిత్తం చెరువులు నింపుటకు నిర్దేశించిన వంతుల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్లు యస్ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్య క్రమంలో మొదటగా తాగునీరు, అనంతరం పంట భూములకు, అనుమతి పొందిన ఆక్వా భూములకు నీరు సరఫరా చేయాలని వంతులవారీ విధాన షెడ్యూలును గ్రామాల్లో టాంటాం వేసి తెలపాలని, గ్రామ వాలంటీర్లు, సచివాలయం ఆర్ బి కే సిబ్బంది ద్వారా రైతులకు ముందుగా తెలియపరచి నీటిని సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ హనోక్ వర్ధన్ కు ఆసియా ఐకానిక్ అవార్డు



భీమవరం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరంలోని గునుపూడి అంబేద్కర్ నగరుకు చెందిన డాక్టర్ యాళ్ళ హానోకు వర్ధన్ కు అంతర్జాతీయ ఆసియా ఐకానిక్ అవార్డును యూఎస్ఏ లోని గ్లోబల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ సార్వటోర్ మోకియు, సుప్రీంకోర్టు అడ్వకేట్ అశోక్ సూద్ శాస్త్రి, డాక్టర్ అంజన్ సిన్హా, వైస్ ఛాన్సలర్ ఆఫ్ ఆసియా కామన్వెల్త్ యూనివర్సిటీ వారు న్యూఢిల్లీలోని రాడిసన్ హెూటల్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో జరిగిన వర్క్ షాప్ లో ఈ అవార్డును డాక్టర్ యాళ్ళ హానోకు వర్ధన్ కు ఈనెల 7వ తేదీన అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యాళ్ళ హానోకువర్ధన్ మాట్లాడుతూ ఈ అవార్డును మానవ హక్కుల పరిరక్షణ, వృద్ధులకు, పేదలకు ఆహారం, దుప్పట్లు పంచడం, వైద్య సహాయం అందించడం వంటి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారానే కాక అనేక మందికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఈ ప్రత్యేక గుర్తింపు పొందానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ హానోక్ వర్ధన్ కు డాక్టర్ రాంబాబు, కె శ్యామలరావు, పి చిట్టిబాబు, కె.సి రాజు, సుధీర్, ఎస్ భాస్కరరావు, కె. వెంకటరావు, వి. స్వర్ణరాజు, కె. రాజబాబు, ఏలేటి న్యూటన్, డి.కె.వి ప్రకాష్, పలువురు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ మామిడి చెట్ల పెంపకం సందర్శించిన ఉపాధి హామీ డైరెక్టర్ చిన్న తాతయ్య



రైల్వే కోడూరు,ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం నందు ముక్క వారి పల్లి గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకం నందు మామిడి మొక్కల పెంపకం లో భాగంగా ఈ పనిని ఉపాధి హామీ పథకం డైరెక్టర్ చిన్న తాతయ్య సందర్శించడం జరిగినది ఇందులో అన్నమయ్య జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ అయినటువంటి మద్దిలేటి మరియు ఎంపీడీవో విజయరావు , ఏపీవో వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగినది మరియు గ్రామంలో ఉన్న రైతులు మహిళలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేశారు

## రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా సరస్వతి పూజ నిర్వహించిన ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పిల్లలు



రైల్వే కోడూరు ప్రజాపాలన ప్రతినిధి: :అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈ రోజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం శ్రీలత ఆధ్వర్యంలో సరస్వతీదేవి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ రోజు చదువుల తల్లి సరస్వతీ దేవి గారి విగ్రహ ప్రతిష్ట జరిగిన రోజు ప్రతి సంవత్సరం కళాశాల లో వేదపండితులు వేద మంత్రాలు చదివి అమ్మ గార్కి ఎంతో నిష్ఠ నియమాలతో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రిన్సిపాల్ మా కళాశాల విద్యార్దులు సరస్వతి తల్లి గారి దీవెనలతో విద్యాబుద్దులు ప్రసాదించాలని ప్రార్ధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్దులు నిష్ఠతోపూజాకార్యక్రమంలో పాల్గొన్నారు

## గవర్నమెంట్ హై స్కూల్ ని సందర్శించిన డిప్యూటీ డిఇఓ బి.వరలక్ష్మి



రైల్వే కోడూరు: ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలోని కే బుడుగుంటుపల్లి పంచాయతీలో ఉన్న ప్రభుత్వ హై స్కూల్ నందు ఈరోజు ఉదయం డిప్యూటీ డి ఈ ఓ ,బి వరలక్ష్మి,, సి సి యశ్వంత్ , హై స్కూల్ ని సందర్శించారు హైస్కూల్లో ఉన్న సదుపాయాలు ఉపాధ్యాయుల శిక్షణ విధానాన్ని మరియు మధ్యాహ్నం భోజనాన్ని పరీక్షించి ఆ భోజనాన్ని భోంచేసి మిడ్ డే మిల్క్ సిబ్బందిని మరియు ఉపాధ్యాయుని అభినందించటం జరిగింది హై స్కూల్ హెడ్మాస్టర్ చంగల్ రెడ్డి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## "ఇన్ఫోసిస్" కు కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఎంపిక



శ్రీకాకుళం ప్రజాపాలన ప్రతినిధి: :స్థానిక కాకినాడ ఆదిత్య మహిళా కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న 90 మంది విద్యార్థినులు మంగళవారం నిర్వహించిన ఇన్ఫోసిస్ బి.పి.ఎమ్ క్యాంపస్ డ్రైవ్ లో కొలువులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. శివ శంకర్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించడం చాలా కష్టతరమని, అటువంటి తరుణంలో కూడా కాకినాడ ఆదిత్య విద్యా సంస్థలు అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నాయని, ఈ విజయానికి కారణం తమ కళాశాలలో విద్యార్థిని చేరిన మొదటి రోజు నుండి క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఇస్తూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఇటీవలే విడుదలైన డిగ్రీ పరీక్షా ఫలితాలలో కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన సంగతి విదితమే. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థినిలకు కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం సభను నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. విజయాన్నందుకున్న విద్యార్థినిలకు ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా. ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డా. ఎన్. సుగునా రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి. ఎల్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట అప్పారావు, ప్లేసెమెంట్ ఆఫీసర్ టి. శ్రీనివాస రావు, కంప్యూటర్ విభాగాధిపతి ఎల్. ప్రసాద రావు,సి ఆర్ టి విభాగాధిపతి పి.మంగరాజు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పోతిన మహేష్ ముందు నువ్వు కార్పొరేటర్‌గా గెలువు.. అప్పుడు నీకు రాజకీయ అవగాహన వస్తుంది



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్లో కొత్తపేట సింగరాజు వారి వీధిలో నూతన పైప్ లైన్ కోసం ఏర్పాటు చేసినటువంటి 31 లక్ష రూపాయలు తో కొత్త పనులకు శంకుస్థాపన చేసి దానికి సంబంధించిన అభివృద్ధి శిలాఫలకం ఏర్పాటు చేయడంతో, డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి చూడలేక కేవలం పత్రిక ప్రచారాల కోసం జనసేన పార్టీకి చెందినటువంటి పోతిన మహేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్న మాటలకు 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ రావు నూతనంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతున్న మాటలను ప్రజలందరూ గుర్తించాలని, ఇక్కడ వేసినటువంటి అభివృద్ధి శిలాఫలకం ఎవరికి ఇబ్బందిగా ఉంది. ఈ శిలాఫలకం వల్ల ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలుగుతుందో ప్రజలు పరిశీలించాలని, అవగాహన లేకుండా మాట్లాడడం పోతిన మహేష్ మాట్లాడ్డం తగదని, మీకు ప్రచారం కావాలంటే మరో విధంగా చూసుకోవాలి తప్ప ఇలాంటి అవగాహన లేకుండా మాట్లాడటం సరైన పద్ధతి కాదని 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ రావు అన్నారు.. వీధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు కు వేసిన శిలాఫలకానికి. మీరు చేసినటువంటి ఆరోపణలకు ఎటువంటి పొంతన లేదని అప్పాజీ అన్నారు....ఛాలెంజ్ మహేష్ .నా పైన కార్పొరేటర్ గా పోటీ చేసి నువ్వు గాని,నీ మనుషులని నామీద పోటీ చేసి గెలువు.గెలవకపోతే నువ్వు రాజకీయాల నుండి. తప్పుకుంటావా...రా పోటీ చెయ్..నీ సత్తా నిరూపించుకో.మా ఎమ్మెల్యే.. మేయర్ అవసరం లేదు. నేను చాలు. అని కార్పొరేటర్ అప్పాజీ సవాల్ చేశాడు... నీకు దమ్ము ధైర్యం ఉంటే నా డివిజన్లో సమస్యలుంటే నా వద్దకు తీసుకురా...

## బొమ్మలసత్రం వార్డెన్ పై చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం..?

**బొమ్మలసత్రం వార్డెన్ వెంకటేశ్వర్లు దగ్గర ముడుపులు తీసుకొని తుతూమంత్రంగ విచారణ జరుపుతున్న సోషల్ వెల్ఫేర్ డిడి**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: :వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు కనీస మౌళిక సౌకర్యాలు కల్పించకుండా మెనూ ప్రకారం భోజనం వసతి లేకుండా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కాకుండా తన ఇష్టానుసరంగా నడుపుతున్న బొమ్మల సత్రం ప్రభుత్వ కళాశాల వసతి గృహం వార్డెన్ వెంకటేశ్వర్ల పై చర్యలు తీసుకోవడంలో స్థానిక వెల్ఫేర్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని %ఙాణాఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ తెలిపారు. స్థానిక నంద్యాల పట్టణంలో ఉన్న కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పీ డీ ఎస్ యూ నంద్యాల జిల్లా అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు కాలకృత్యలు తీర్చుకోవాకంటే బాత్రూమ్స్ పూర్తిగా పాడైపోయిన పరిస్థితి ఉందని పబ్లిక్ టాయిలెట్స్ కంటే దారుణంగా ఉన్నాయని దీనివల్ల విద్యార్థులు ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అనారోగ్యాల బారిన పడుతున్నారని అలాగే స్నానాలు చేయడానికి కూడా నీటి కొరత, త్రాగేందుకు మినరల్ వాటర్ సౌకర్యం సరిగా లేదని ప్రభుత్వం ఇచ్చే మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించకుండా తనకు నచ్చినట్టు పప్పు, నీళ్ళ చారు తో సరిపెడుతున్నారని వారానికి ఒకసారి గుడ్డు, చికెన్ ఇస్తే ఇస్తారు లేదంటే లేదని, కనీసం కళాశాల వసతి గృహంలో మెను చాటులేని పరిస్థితి విద్యార్థులకు ఈ రోజు ఏం పెడతారు అన్న సమాచారం కూడా లేనటువంటి పరిస్థితి ఉందని అటువంటి వసతి గృహాలలో స్థానిక సోషల్ వెల్ఫేర్ డిడి గారు సందర్శించి విద్యార్థులకు న్యాయం చెయ్యలేని పరిస్థితుల్లో ఉన్నారని,వసతి గృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే రిజిస్టర్ లో ఎక్కువగా చూపుతూ తప్పుడు లెక్కలతో సొమ్ము చేసుకుంటున్నారని ఇలాంటి వారికి స్థానిక వెల్ఫేర్ డిడి గారు మతాస్ పలకడం సబబు కాదన్నారు జిల్లా కేంద్రంలోనే ఈ విధంగా హాస్టల్లో నిర్వహణ ఉందంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హాస్టల్లో విద్యార్థులు ఏ విధంగా విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని ఆయన పైన చర్యలు తీసుకోవడంలో సాంఘిక సంక్షేమ వెల్ఫేర్ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సమాధానం చెప్పాలని హెచ్చరించారు తక్షణమే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జిల్లావ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ డిడి గారు హాస్టల్లో సందర్శించాలని తెలిపారు లేనిపక్షంలో త్వరలోనే అన్ని ఆధారాలతో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున గారిని కలిసి సమస్యలను,ఆధారాలను విన్నవిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు అరుణ్, చందు, బాష, మనోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారధి ట్రస్ట్ 18 సైకిళ్ల పంపిణీ



ఏలూరు జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ నాల్గవ వార్డ్ ఇందిరానగర్ కాలనీ లోని శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆరవ వార్షికోత్సవం పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా ముప్పై రోజుల ముందు వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు వలవల తాతాజీ సారథ్యంలోని ట్రస్ట్ సభ్యులు సంకల్పించి ప్రారంభించి కొనసాగిస్తున్న బాలికా విద్యా ప్రోత్సాహక సైకిళ్ల పంపిణీలో ముందుగా ప్రకటించిన రీతిలో ఫిబ్రవరి 9 లోపు 18 సైకిళ్లు అందించే కార్యక్రమ లక్ష్యం నేటితో పూర్తయింది. బుధవారం ఉదయం స్థానిక ఇందిరానగర్ కాలనీ శ్రీఅభయాంజనేయస్వామి వారి దివ్యసన్నిధిలో జరిగిన వారధి ట్రస్ట్ కార్యక్రమంలో మరో మూడు సైకిళ్లు ముగ్గురు బాలికలకు పంపిణీ ముగ్గురు దాతలతో నిర్వహించి మొత్తంగా 18 సైకిళ్లు పంపిణీ సంకల్పలక్ష్యం విజయవంతంగా పూర్తిచేసింది. వివరాలలోకి వెళ్తే ఈరోజు దాతలుగా గోకుల పారిజాతగిరి ప్రధానాచార్యులు నల్లూరి రవికుమారాచార్యులు మరియు చిట్టూరి రాజ్యలక్ష్మి మరియు దవులూరి శ్రీరాములు నిలవగా వీరిద్వారా బాలికల ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న మాదాసు గీత,బాలుర పాఠశాల లో ఆరవ తరగతి చదువుతున్న తలారి లక్ష్మీ పూజా ప్రసన్న,మరియు ఏడవ తరగతిలో ఉన్న పెదపూడి మమత వర్ధని అనే ముగ్గురు బాలికలకు మూడు సైకిళ్లు అందించింది వారధి ట్రస్ట్ వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు వలవల తాతాజీ మాట్లాడుతూ దాతల తోడ్పాటుతో సునాయాసంగా నిర్దేశిత లక్ష్యం చేరుకోగలిగామని మంచి చేయాలన్న తలంపు ఉంటే జంగారెడ్డిగూడెంలో అండగా నిలిచే దాతలకు కొదవులేదని మరోసారి నిరూపణ అయిందని,ఈరోజు దాతలైన నల్లూరి రవికుమారా చార్యులు,చిట్టూరి రాజ్యలక్ష్మి, దవులూరి శ్రీరాములకు మరియు తన వెన్నంటి నిలిచే మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సామాజికవేత్త కే ఎల్ ఎన్ ధనకుమార్ మాట్లాడుతూ వారధి ట్రస్ట్ సేవలను గుర్తించి ఆదరించే దాతలు గత ఆరు సంవత్సరాలు గా ఎన్నో కార్యక్రమాలు వారధి చేయగలిగేందుకు మరింత శక్తిని నిరంతరాయంగా అందిస్తూనే ఉన్నారని,శ్రీఅభయాంజనేయస్వామి వార్షికోత్సవంలో సేవాకార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభను మరింత పెంచాయని అన్నారు. అనంతరం బాలికలకు సైకిళ్లు అందజేసింది వారధి ట్రస్ట్ కార్యక్రమంలో బీ జే పీ జిల్లా ఉపాధ్యక్షురాలు పీసుపాటి రామలక్ష్మి, హనుమాన్ శోభాయాత్ర ప్రతినిధులు ఆకుల సాంబశివరావు,ఇర్రంకి శంభు ప్రసాద్,పరాంకుశం రమణ బాబు,సత్యసాయి సబ్ జోన్ కన్వీనర్ నర్రా రాంబాబు మరియు,వలవల మేరీ సుశీల, పెదవేగి రాంబాబు,మద్దిపాటి శ్రీను మరియు వారధి ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్క పేషెంట్ కి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం: వెలంపల్లి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం. కొత్త పేటలో గల షేక్ రాజా సాహెబ్ హాస్పిటల్ నందు మంగళవారం నాడు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది కమిటీ చైర్మన్. మాజీ మంత్రి. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో హాస్పిటల్లో జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులు గురించి ఇంకా జరగవలసిన అభివృద్ధి పనుల పై చర్చించారు ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గడిచిన జనవరి నెలలో 7567 మందికి వివిధ రకాల వైద్యాలు అందించడం జరిగిందన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి వున్నామన్నారు. అన్ని విభాగాలకు డాక్టర్స్ అందుబాటులో వున్నారన్నారు. అన్ని రకాల వసతులుకల్పిస్తున్నారన్నారు. ప్రతి ఒక్క పేషెంట్ కి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ సభ్యులైన ఆసుపత్రి సూపెరిండేంట్ వాణి శ్రీ,మరియు ఆసుపత్రి సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## దుర్గగుడి పాలకమండలి సభ్యుడు కట్ట సత్తయ్య అభినందనలు తెలిపిన వైసిపి నాయకులు



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ. ప్రజా పాలన ప్రతినిధి: ఇంద్రకీలాద్రి. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి సభ్యులు. కట్ట సత్తయ్యని బుధవారం తన ఆఫీస్ కార్యాలయం నందు. వైయస్సార్ కాలనీ ఎంపీటీసీ. కే సత్యనారాయణ.. సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. పువ్వుల కాంతారావు.. పీతా బుజ్జి.. నాగోతి శ్రీనివాసరావు. ఎన్ ఎస్ ఆర్.. సత్తయ్యని కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు...ఈ సందర్భంగా దుర్గగుడి పాలకమండలి సభ్యుడు కట్ట సత్తయ్య మాట్లాడుతూ. నాకు ఇటువంటి అవకాశం కల్పించినటువంటి. దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ,మంత్రివర్యులు .. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే. వెలంపల్లి శ్రీనన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. అలాగే దేవస్థానం కమిటీ చైర్మన్ కర్నాటి రాంబాబుకి. మరియు నాతోటి పాలకమండలి సభ్యులందరికీ కలిసి అభివృద్ధి కృషి చేస్తానని సత్తయ్య అన్నారు...

## ఉదయగిరి ఎమ్మెల్యేకు అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు



ఉదయగిరి ప్రజాపాలన ప్రతినిధి: సీనియర్ రాజకీయ నాయకులు శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి బుధవారము తీవ్ర అస్వస్థతకు గురైనారు కుటుంబ సభ్యులు హుటాహుటిన నెల్లూరు అపోలో వైద్యశాలకు తరలించారు వైద్యులు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి మెరుగుగా ఉందని మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తరలించారు చంద్రశేఖర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిల్ల నారాయణరెడ్డి, మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకర్ల నాగేశ్వరరావు, సిద్ధమూర్తి నారాయణ రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, వరికుంటపాడు సింగిల్ విండో అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, వరికుంటపాడు సీనియర్ నాయకులు గురువారెడ్డి, దుగ్గినేని వెంకట్ చంద్రశేఖర్ రెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా భగవంతున్ని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.

## నకిరేకల్ వేముల హనోక్ చర్చి కి వాటర్ మోటార్ ఇచ్చిన వేదాస్ వెంకయ్య




నకిరేకల్ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో ని ప్రెజ్ ఈవాంజికల్ చర్చి 17వ వార్షికోత్సవం సందర్భంగామందిరానికి వాటర్ మోటార్ ఇచ్చినమాజీ శాసనసభ్యులు వేదాస్ వెంకయ్య గారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ కమిటీ చైర్మన్,వనమాల రమేశ్ నేతకోట్ల సునీత దేవి ముదిరాజ్‌జిల్లా అధ్యక్షురాలు తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళ అధ్యక్షురాలుబోనగిరి రమేశ్ గుప్తా జిల్లా కోశాధికారి మ్యారేజ్ బ్యూరోమిర్యాల సంధ్యా రాణీజెఎసి జిల్లా అధ్యక్షుడుమాగి జోసెఫ్ బాబుజెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షుడుకందుల విజయ్ కుమార్‌మరియు నకిరేకల్ పట్టణ పాస్టర్ యూనియన్ నాయకులు దైవ సేవకులు, మహిళ లు, యువతి యువకులు, మందిరం స్థానిక పెద్దలు, బాధ్యులు పాల్గొన్నారు



# ఎన్టీఆర్ సినిమాలో విక్రమ్?



తన సినిమాల్లోకి సరైన స్టార్ కాస్ట్ ను తీసుకురావడంలో దర్శకుడు కొరటాల శివ చాలా దిట్ట. మిర్చి లో సత్యరాజ్ ను, జనతా గ్యారేజ్ లో మోహన్ లాల్ ను అలాగే తీసుకువచ్చాడు. ఆచార్యలోకి రామ్ చరణ్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు లేటెస్ట్ గా చేయబోతున్న ఎన్టీఆర్ సినిమా కూడా అలాంటి ఫీట్ నే చేయబోతున్నారు. అసలే పాన్ ఇండియా భారీ సినిమా. అందుకే తమిళ, హిందీ రంగాల నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. సినిమాలో ఓ కీలకమైన పాత్రకు తమిళ హీరో విక్రమ్ ను తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒకవేళ విక్రమ్ కాకుండా మరెవరు అనే ఆలోచన కూడా సాగుతోంది. బాలీవుడ్ నుంచి సైఫ్ ఆలీఖాన్ పేరు కూడా పరిశీలనలో వున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ సమస్య సదరు నటుల అంగీకారంతో పాటు, డేట్ లు అడ్జస్ట్ కావడం కూడా.ఎందుకంటే ఈ సినిమాను నవంబర్ లోపు కచ్చితంగా ఫినిష్ చేయాల్సి వుంది. ఈ సినిమా తరువాత ఎన్టీఆర్ అత్యవసరంగా ప్రశాంత్ నీల్ సినిమా మీదకు వెళ్లాల్సి వుంది. ఇదిలా వుంటే ఎన్టీఆర్ 30 సినిమాకు ఈ నెలలో పూజ చేసి, మార్చి నుంచి షూట్ కు వెళ్తారు.

## వినరో భాగ్యము..నెంబర్ల కాన్సెప్ట్




గీతా సంస్థ, జిఎ2 నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా 'వినరో భాగ్యము విష్ణు కథ'. ఈ నెల 17న విడుదల. ఈ సినిమా ట్రయిలర్ వచ్చేసింది. కాన్సెప్ట్ పాతదే..కొత్తగా మార్చినట్లు కనిపిస్తోంది. పొరుగువాడికి కొంత సాయపడాలనే సందేశం. అయితే మొబైల్ అన్నదే సర్వస్వమైన కాలంలో మన పొరుగువాడు అంటే మన పక్క నెంబర్ వాడు అన్నది ఈ ట్రయిలర్ లో చెప్పిన కొత్త నిర్వచనం. మొబైల్ చివరి నెంబర్ కు ముందు వెనుక నెంబర్లు మన నైబర్స్ అనేది ఈ సినిమా కొత్త కాన్సెప్ట్. ఆ నెంబర్లు మంచి వాళ్లవి అయితే వేరే సంగతి. చెడ్డవాళ్లవి అయితే ఇంకో సంగతి.హీరో నెంబర్ కు ఓ పక్క ఓ మంచి అమ్మాయి వుంది. కానీ అదే అమ్మాయి నెంబర్ అటు పక్క ఓ దుర్మార్గుడు వున్నాడు. చెప్పుకోవడం వరకు బాగానే వుంది. కానీ కొత్త దర్శకుడు అబ్బూరి దీని చుట్టూ ఎలాంటి కథ, ఏ విధంగా అల్లుకున్నారు అన్నదాన్ని బట్టి వుంటుంది సినిమా. ట్రయిలర్ అయితే కాస్త ఇంట్రస్టింగ్ గా కట్ చేయాలని ప్రయత్నం అయితే చేసారు. రకరకాల లేయర్లు వున్న కథ అనేలా వుంది ట్రయిలర్. అందుకే ఒకదానితో ఒకదానికి పొంతన లేని సీన్లు అన్నీ పరుచుకున్నాయి. తిరుపతి నేపథ్యంలో తీసిన ఈ చిత్రంలో మురళీశర్మ తో ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ చేయించినట్లు కనిపిస్తోంది. కిరణ్ అబ్బవర్ నటన రెగ్యులర్ నే. హీరోయిన్ కు ట్రయిలర్ లో మరీ ఎక్కువ ప్లేస్ లేదు. టోటల్ గా ట్రయిలర్ చూస్తే సినిమా చూసి కానీ కాన్సెప్ట్ క్లిక్ కావడం డిసైడ్ కాలేము అన్న రీతిగా వుంది.

# మహేష్ సినిమా కోసం అత్యంత భారీ సెట్



ఇప్పటి వరకు టాలీవుడ్ లో వేయనంత భారీ ఇంటి సెట్ నిర్మాణం జరుగుతోంది. మహేష్-త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఓ భారీ సినిమాను నిర్మిస్తోంది హారిక హాసిని సంస్థ. ఈ సినిమా తొలి షెడ్యూలు ఇటీవలే సారథి స్టూడియోలో ముగిసింది. ఇందుకోసం సారథి స్టూడియోలో పల్లెటూరు బ్యాక్ డ్రాప్ లో ఓ ఓల్డ్ మోడల్ డాబా ఇల్లు సెట్ వేసారు.ఈ సినిమా రెండో షెడ్యూలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కాబోతోంది. ఇందుకోసం నగర శివార్లలో ఓ భారీ ఇంటి సెట్ నిర్మాణం జోరుగా జరుగుతోంది. దాదాపు 10 కోట్ల రూపాయలను ఇందుకోసం వెచ్చిస్తున్నారు. ఇప్పటి వరకు టాలీవుడ్ లో ఇంత భారీ ఇంటి సెట్ నిర్మాణం చేయలేదు అనేంత రేంజ్ లో ఈ సెట్ ను నిర్మిస్తున్నారు. కొన్ని వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సెట్ వుంటుంది. అది కూడా కేవలం ఒక్క ఫ్లోర్ మాత్రమే అని తెలుస్తోంది. థమన్ సంగీతం అందిస్తున్న మహేష్ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్. ఈ సినిమాను చకచకా ఫినిష్ చేసి రాజమౌళి సినిమా మీదకు వెళ్లాలని హీరో మహేష్ బాబు మార్నింగ్ టు ఈవెనింగ్ వర్క్ చేస్తున్నారు. తొలి షెడ్యూలు అంతా కూడా మార్నింగ్ సెవెన్ కే సెట్ కు వచ్చేసారు. ఎక్కడా గ్యాప్ ఇవ్వకుండా వర్క్ చేసారు.

# మామ..అల్లుళ్లతో త్రివిక్రమ్ ఆట!





దర్శకుడు త్రివిక్రమ్..హారిక హాసినిలో కావచ్చు. పవన్ కళ్యాణ్ దగ్గర కావచ్చు. ఆయన మాటే శాసనం. ఇప్పుడు ఆ రెక్కలు మరికొన్ని ప్రొడక్షన్ హౌస్ లకు కూడా విస్తరిస్తున్నాయి. సినిమాలు సెట్ చేయడం ద్వారా ఆ ప్రొడక్షన్ హౌస్ లు త్రివిక్రమ్ నీడలోకి వచ్చేసాయి. కానీ ఇలా రావడం ఆయనకు, ఆ సంస్థలకు బాగానే వుందేమో కానీ, పాపం ఓ మెగా హీరోకి మాత్రం తన కెరీర్ ఎటు వెళ్తోందో తెలియని పరిస్థితి వుంది.ఓ తమిళ సినిమా రీమేక్ ప్రాజెక్టు ను పవన్ కోసం సెట్ చేసారు త్రివిక్రమ్. దాంట్లో సాయి ధరమ్ తేజ్ ను రెండో హీరోగా ఆయనే ఫిక్స్ చేసారు. ఇక అక్కడి నుంచి అలా కూర్చోపెట్టారు. చెప్పే వరకు ఎవరికీ డేట్ లు ఇవ్వవద్దు అని చెప్పేసారు. ఎప్పటికీ జరగకపోవడంతో చేతిలో వున్న సినిమా షూట్ కానిచ్చేయమన్నారు. తరువాత మరో సినిమా స్టార్ట్ చేయాలి అంటే ముందు ఈ త్రివిక్రమ్ సెట్ చేసిన ప్రాజెక్టు సంగతి తేలాలి. ఎప్పుడు అని అడిగే వీలు లేదు. ఎప్పుడు రమ్మంటే అప్పుడు జీ హుజూర్ అంటూ వెళ్లిపోవాల్సిందే. పైగా అసలు ఆ రీమేక్ తన కెరీర్ ఏ మేరకు ఉపయోగపడుతుందో తెలియదు. మామయ్య సినిమా. త్రివిక్రమ్ చెప్పారు అంతే.నినికి యాక్సిడెంట్ రిగి కోలుకున్న తరువాత చాల ప్లాన్డ్ గా సినిమాలు చేయాలి. ఇప్పుడు నడుస్తున్న థ్రిల్లర్ సినిమా విరూపాక్ష మంచి సబెక్ట్ నే. తరువాత లైన్ లో సరైన సినిమాలు ఎంచుకోవాలి అంటే ఈ రీమేక్ అడ్డంగా వుంది. ఇది కేవలం సాయి ధరమ్ తేజ్ కు మాత్రమే కాదు. పవన్ ఫ్యాన్స్ కు కూడా నచ్చడం లేదు. వారు సోషల్ మీడియాలో గోల పెడుతున్నారు. రీమేక్ లు వద్దు అంటూ. పైగా త్రివిక్రమ్ ను కామెంట్ చేస్తున్నారు కూడా.ఇదిలా వుంటే ఇలా సెట్టింగ్ లు చేయడం వల్ల త్రివిక్రమ్ పేరు కూడా బదనామ్ అవుతోంది. ఇందులో ఆయనకు లాభం వుందో లేదో తెలియదు కానీ, త్రివిక్రమ్ కేవలం లాబియింగ్ చేసి సంపాదించుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వాటి సంగతి ఎలా వున్నా పవన్, సాయి ధరమ్ తేజ్ కెరీర్ ను కూడా కనీసం త్రివిక్రమ్ చూడాలి కదా?

# భార్యాభర్తలుగా మారిన కియరా అద్వానీ, సిద్దార్థ



బాలీవుడ్ లో మరో జంట వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. హీరోయిన్ కియరా అద్వానీ, హీరో సిద్దార్థ్ మల్హోత్రా పెళ్లి చేసుకున్నారు. జైసల్మేర్ లోని సూర్యగఢ్ ఫైవ్ స్టార్ హోటల్ రిసార్ట్ లో వీళ్ల పెళ్లి ఈరోజు అంగరంగ వైభవంగా జరిగింది. షేర్షా సినిమా టైమ్ లో కలుసుకున్నారు కియరా-సిద్దార్థ్. అప్పట్నుంచి ఇద్దరూ చాలా క్లోజ్ అయ్యారు. ఆ సినిమా రిలీజ్ అయ్యే టైమ్ కే వాళ్ల డేటింగ్ వ్యవహారం బయటకొచ్చింది. అప్పట్నుంచి ప్రేమించుకుంటున్న ఈ జంట, ఇన్నాళ్లకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది.జైసల్మేర్ లో 3 రోజుల పాటు వీళ్ల పెళ్లి గ్రాండ్ గా జరిగింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, కొద్దిమంది బాలీవుడ్ ప్రముఖుల సమక్షంలో ఈ వెడ్డింగ్ జరిగింది. హిందూ సంప్రదాయ పద్ధతిలో కియరాను వివాహమాడాడు సిద్దార్థ్ మల్హోత్రా. పెళ్లికి వచ్చిన అతిథుల కోసం ఖరీదైన రూమ్స్ బుక్ చేసింది ఈ జంట. ఎయిర్ పోర్ట్ నుంచి వాళ్లను కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చేందుకు లగ్జరీ కార్లు ఏర్పాటుచేసింది. ప్రతి రోజూ వందల వెరైటీల్ని వడ్డించింది. అయితే పెళ్లి వేదిక దగ్గరకు మాత్రం ఎవ్వర్నీ ఫోన్లతో అనుమతించలేదు. అందరూ తమకు కేటాయించిన గదుల్లో సెల్ ఫోన్లు వదిలేసి పెళ్లికి వచ్చారు.ఈరోజు రాత్రి హోటల్ లోనే భారీ రిసెప్షన్ ఏర్పాటుచేశారు. 12వ తేదీన ముంబయిలో ఓ రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఢిల్లీలో కూడా మరో రిసెప్షన్ ఏర్పాటు చేసింది ఈ జంట. అందరు హీరోయిన్లలానే కియరా కూడా పెళ్లి తర్వాత సినిమాలు కొనసాగిస్తుంది. ప్రస్తుతం ఆమె రామ్ చరణ్ సరసన శంకర్ దర్శకత్వంలో సినిమా చేస్తోంది.

# సిరివెన్నెల..ఇళయరాజా..కృష్ణవంశీ..



ఈ మూడు పేర్లు చాలు..ఓ పాట వినాలి అనే ఆసక్తిని విపరీతంగా జనరేట్ చేయడానికి. సిరివెన్నెల తన పాటల్ని మనకు వదిలి వెళ్లిపోయారు. కానీ ఆయనకు దర్శకుడు కృష్ణవంశీ అంటే ఎంత ప్రేమో సినిమా జనాలకు తెలిసిందే. అందుకే ఆ రుణానుబంధం వున్నట్లుంది..ఓ చివరి పాటను కృష్ణవంశీకి ఇచ్చి మరీ వెళ్లారు. చిరకాలంగా కృష్ణ వంశీ తీస్తున్న రంగమార్తాండ సినిమా కోసం ఎప్పుడో రాసి వెళ్లారు ఈ పాటను. మ్యూజిక్ మాంత్రికుడు ఇళయరాజా స్వరకల్పన. అసలే సంగీతం అంటే విపరీతమైన అభిమానం, అభిరుచి వున్న దర్శకుడు..ఇళయరాజాకు తోడయితే ఎలాంటి పాట పుడుతుంది. అదే కదా అసలు సిసలు ఆసక్తి.అలాంటి పాటను ఈ రోజు విడుదల చేసారు. 'నన్ను నన్నుగా ఉండనీవుగా..ఎందుకంటు.. నిందలేవీ వెయ్యలేనుగా' అంటూ అమ్మాయి పాడే ప్రేమగీతం ఇది. తొలిలైన్ లోనే తన మార్క్ చూపించారు సిరివెన్నెల. అక్కడి నుంచి సాగిన చరణాలు, అక్షర తోరణాలు సిరివెన్నెల మార్కును పాడుతూనే సాగాయి.ఇలాంటి పాటకు ఇళయరాజా తన స్టయిల్ ట్యూన్ ను అందించారు. ఇనుస్ట్రుమెంటేషన్ కొత్తగా ప్రయత్నించలేదు. అభిమానులకు పరిచయం అయిన ఇళయరాజా వాయిద్య సంచయమే. ట్యూన్ అటు ఫాస్ట్ కాదు. ఇటు స్లో కాదు..అన్నట్లుగా మిడిల్ లో సాగింది. అందువల్ల కొత్తగా అనిపిస్తుంది. సింగర్ రజనీ గాయత్రి స్వరం కొత్తగా, హుషారుగా వుంది.రంగమార్తాండ సినిమా కు ఇప్పటి వరకు మెగాస్టార్ వాయిస్ ఓవర్, బ్రహ్మానందం డైలాగ్ బిట్ వదిలారు. రెండూ కూడా సినిమా ప్రేమికులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఈ సాంగ్ కూడా కచ్చితంగా అదే దారిలో వెళ్తుంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com